ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం singidinews.com

సోమవారం 5 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 109 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar



'చుట్టమల్లె' డీప్‌ఫేక్..

- తొలిసారిగా స్పందించిన జాన్వీ కపూర్
- ఇది లైంగిక దాడితో సమానం అంటూ జాన్వీ కపూర్ తీవ్ర ఆగ్రహం
- నీచమైన, సిగ్గుమాలిన చర్య అంటూ మండిపడ్డ జూ.ఎన్టీఆర్
- కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.. ఏఐ దుర్వినియోగంపై ఆందోళన
- జాన్వీ, ఎన్టీఆర్‌లకు మద్దతుగా నిలిచిన పలువురు సినీ ప్రముఖులు

2



'వికసిత్ భారత్' సాధించడం సాధ్యమే..

ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ 2



చైనా ఎదుగుదలతో ప్రపంచంలో కొత్త పోటీ

- తన విధానాల్లో మార్పు చేసుకొని అమెరికా కావాలనే ఒంటరి శక్తిగా మారిందని స్పష్టం
- అమెరికా- చైనా పోటీతో పరిస్థితులు మారిపోయాయన్న కేంద్ర మంత్రి

2

రాజీనామా ఉద్యమం-2



ధర్మేంద్ర ప్రధాన్ తర్వాత మరో ఉద్యమం

- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు కాక్రోచ్ పార్టీ డిమాండ్
- ఎస్ఐఆర్‌తో సీఈసీపై పెరిగిన రాజకీయ ఒత్తిడి
- ఈసీలోనే ఇద్దరు కమిషనర్ల అసమ్మతి
- సీఈసీని తప్పించడం అంత ఈజీనా?

ఎస్ఐఆర్.. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ. అర్హులైన ఓటర్లను గుర్తించడం.. అనర్హులు, డూప్లికేట్ నమోదులను తొలగించడం లక్ష్యంగా ఈ ప్రక్రియ చేపట్టామని ఈసీ చెబుతోంది. అయితే.. భారీగా పేర్లు తొలగిపోయే అవకాశం ఉందంటూ ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వ్యవహారం ఇప్పుడు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ చుట్టూ రాజకీయ ఒత్తిడిని పెంచింది.

- న్యూఢిల్లీ బ్యూరో - సింగిడి

ఈసీలోనే అసమ్మతి

ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. పది నెలల్లో 14 సందర్భాల్లో కొన్ని నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. అయితే.. తుది నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఈసీ స్పష్టం చేసింది.

రాజీనామాకు డిమాండ్

ఈ పరిణామాల నేపథ్యంలో పలు ప్రతిపక్ష పార్టీలు జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు కోరుతున్నాయి. మరోవైపు కాక్రోచ్ జన్‌తా పార్టీ 48 గంటల్లో పదవి వీడాలని డిమాండ్ చేస్తూ ఉద్యమానికి పిలుపునిచ్చింది.

ధర్మేంద్ర ప్రధాన్ తర్వాత..

ఇక్కడే ఆసక్తికరమైన పోలిక తెరపైకి వచ్చింది. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఇదే సంస్థ గతంలో ఉద్యమించింది. ఇప్పుడు అదే వర్గం సీఈసీపై చర్యలు కోరుతోంది. అయితే.. కేంద్ర మంత్రి పదవికి, సీఈసీ పదవికి వర్తించే నిబంధనలు వేరు.

సీఈసీని ఎలా తప్పిస్తారు?

స్వయంగా పదవి వీడటం ఒక మార్గం. కానీ బలవంతంగా తొలగించాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే తరహా రాజ్యాంగ ప్రక్రియ ఉంటుంది. నిరూపిత దుర్వ్యవహారం లేదా అసమర్థత వంటి కారణాలు అవసరం. పార్లమెంట్‌లో ప్రత్యేక మెజారిటీతో తీర్మానం ఆమోదం పొందాలి.

ఇప్పటికే వేటు ప్రయత్నం

జ్ఞానేశ్‌కుమార్‌ను తప్పించాలన్న ప్రయత్నం ఇప్పుడే మొదలైనది కాదు. ఈ ఏడాది పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీలు తొలగింపు కోసం నోటీసు ఇచ్చారు. అది తిరస్కరణకు గురైంది. ఇప్పుడు మళ్లీ రాజీనామా డిమాండ్లు తెరపైకి వచ్చాయి.

అసలు కథ ఇదే

ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు.. ఈసీలో నమోదైన భిన్నాభిప్రాయాలు.. రాజకీయ పార్టీల విమర్శలు.. కాక్రోచ్ పార్టీ ఉద్యమం.. ఇప్పటికే జరిగిన తొలగింపు ప్రయత్నం.. ఇలా జ్ఞానేశ్‌కుమార్ వ్యవహారం పలు మలుపులు తిరిగింది. ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో ఉద్యమం రాజీనామా డిమాండ్ వరకు వెళ్లింది. ఇప్పుడు అదే సంస్థ సీఈసీపై చర్యలు కోరుతోంది. కానీ.. సీఈసీని పదవి నుంచి తప్పించడం మాత్రం అంత సులభం కాదు. ఎస్ఐఆర్‌పై మొదలైన రచ్చ చివరకు ఎన్నికల సంఘం నిర్ణయ ప్రక్రియ, స్వతంత్రతపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నదే ఇప్పుడు అసలు చర్చ.



తెలంగాణకు బీసీ గ్యారంటీగా

ముఖ్యమంత్రి అవుతాడు

ఖర్గే, రాహుల్ ఇచ్చిన ధైర్యంతోనే ఈ మాట చెబుతున్నా

శంషాబాద్ ఓబీసీ బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ

తెలంగాణకు బీసీయే గ్యారంటీగా ముఖ్యమంత్రి అవుతాడని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీసీలకు రావాల్సిన వాటా తీసుకుంటామని.. అవసరమైతే లాక్కుంటామని వ్యాఖ్యానించారు. బీసీలది న్యాయమైన కోరిక అని అన్నారు. బీసీలకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అండగా ఉంటారని చెప్పారు. శంషాబాద్‌లో ఆదివారం నిర్వహించిన టీపీసీసీ ఓబీసీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

- హైదరాబాద్, అక్టోబర్ 4 (సింగిడి)



మహిళల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోం: విజయ్ 2

స్టాలిన్‌కు సీఎంహెచ్చరిక

సీనియర్ సిటిజన్లకు ఉచిత బస్ పాసులు!

పరిశీలిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2

- మహిళల మాదిరిగానే వృద్ధులకూ సౌకర్యం కల్పించేందుకు కసరత్తు
- త్వరలోనే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- అర్హతలు, విధివిధానాలు ఖరారుపై దృష్టి
- రాష్ట్రంలో 48 లక్షల మంది వృద్ధులు





షియర్‌జోన్ దాటిన తవ్వకాలు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు

2028 నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక: మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో షియర్‌జోన్‌ను దాటి తవ్వకాలు జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన టన్నెల్‌లో ఇప్పటి వరకు 79 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు పడిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 2

- హైదరాబాద్, అక్టోబర్ 4 (సింగిడి)



కరువుపై ప్రత్యేక కేబినెట్‌కు

కవిత డిమాండ్

నవంబర్ వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

హైదరాబాద్, అక్టోబర్ 4 (సింగిడి) :

రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కరువును ఎదుర్కోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రైతుల సమస్యలపై వెంటనే ప్రత్యేక కేబినెట్ సమావేశం నిర్వహించి కరువు మండలాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు సాగు చేసిన పంటలు చేతికొచ్చే వరకు నవంబర్ నెలాఖరు వరకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం ముందస్తు ...మిగతా 2లో

కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు



- కేబీఆర్ పార్క్ చుట్టూ మౌలిక సదుపాయాల ప్రణాళికలో మార్పు
- బహుళ ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- పంజాగుట్ట ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు కారిడార్
- కొత్త ప్రతిపాదనకు సూత్రప్రాయంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం
- ఐటీ కారిడార్ వైపు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కల్పించడమే లక్ష్యం
- ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే కారిడార్! 2

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్-సిటి (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక మార్పులు చేసింది.

హైదరాబాద్, అక్టోబర్ 4 (సింగిడి)

ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం



- ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేయాలన్నది తన ప్లానేనన్న కోపైలట్
- విచారణలో నేరాన్ని అంగీకరించిన హమామ్ అల్-హమామీ
- కెప్టెన్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి దాడి చేశానని వెల్లడి
- హమామ్ సోషల్ మీడియాలో వేలకొద్దీ ఉగ్రవాద పోస్టుల గుర్తింపు
- ఉగ్రసంస్థల హస్తంపై ఇజ్రాయెల్, సౌదీ ఏజెన్సీల దర్యాప్తు 2

తెలంగాణలో శ్వేత విప్లవం

- తూప్రాన్ డెయిరీ ప్లాంట్ నాంది
- రూ.400 కోట్లతో అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్..
- 18 నెలల్లో నిర్మాణం పూర్తి..
- రైతులకు అదనపు ఆదాయం..
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



వెల్దుర్తి, అక్టోబర్ 4 (సింగిడి)

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి శివారులో న సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభ్యున్నతి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణలో ...మిగతా 2లో

3డీ ప్రింటింగ్‌తో పేదల ఇళ్లు

- చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు 2
- ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్ అన్న శివరాజ్‌సింగ్ చౌహాన్
- రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం



షియర్‌జోన్ దాటిన తవ్వకాలు

ప్రమాదకరమైన షియర్‌జోన్‌ను దాటి తవ్వకాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ఐదు నుంచి ఆరు నెలల్లో సుమారు 700 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఎస్‌ఎల్‌బీసీ పనులపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. 43.968 కిలోమీటర్ల ప్రధాన టన్నెల్‌లో ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తికాగా మరో 9.1 కిలోమీటర్ల తవ్వకాలు మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో వేగం పెంచాలి

ప్రస్తుతం రోజుకు 7 నుంచి 7.5 మీటర్ల మేర పనులు జరుగుతున్నాయని, అదనపు డ్రిల్లింగ్ బూమర్, ఎలక్ట్రిక్ లోడర్లు, ఆధునిక ఎక్స్‌కవేటర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. జర్మనీ నుంచి అక్టోబర్ చివరికి లోకోమోటివ్ రానుందని, దీంతో టన్నెల్‌లో తవ్విన మట్టిని వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో 48 గంటలు పట్టిన నిర్మాణ సైకిల్ ప్రస్తుతం 20ఉ24 గంటలకు తగ్గిందని, దాన్ని సుమారు 10 గంటలకు తగ్గించి పనుల వేగం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. మేఉజూన్ 2028 నాటికి టన్నెల్–1 బ్రేక్‌థ్రూ పూర్తి చేసి జూన్ 2028 నాటికి నీటిని అందించేలా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనులు కొనసాగించాలని సూచించారు.

‘వికసిత్ భారత్’

సాధించడం సాధ్యమే

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (సింగిడి)

భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే వికసిత్ భారత్ 2047 లక్ష్యం కేవలం కల మాత్రమే కాదని, అది కచ్చితంగా సాధించగల వాస్తవమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ముందుకు సాగుతోందని, సరైన విధానాలు, నిలకడైన వృద్ధి రేటుతో ఈ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు.

బలమైన ఆర్థిక పునాదులు..

దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం, అంతర్జాతీయ సవాళ్లను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి భారత ఆర్థిక వ్యవస్థకు ఉందని శక్తికాంత దాస్ తెలిపారు. డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ , మన్యుఫాక్చరింగ్ రంగంలో వస్తున్న మార్పులు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కీలక అంశాలు దేశ ప్రగతికి బలమైన సోపానాలుగా నిలుస్తున్నాయని వివరించారు. రాబోయే దశాబ్ద కాలంలో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటుందని శక్తికాంత దాస్ విశ్వాసం వ్యక్తం చేశారు.

సీనియర్ సిటిజన్లకు

ఉచిత బస్ పాసులు!

హైదరాబాద్, అక్టోబర్ 4 (సింగిడి)

తెలంగాణలోని సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వయోవృద్ధులకు కూడా వర్తింపజేసే ప్రతిపాదనను సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలతో పాటు పురుషులతో సహా వయోవృద్ధులందరికీ ప్రయోజనం చేకూర్చేలా ఈ పథకాన్ని వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తే వృద్ధులు ఆసుపత్రులు, పుణ్యక్షేత్రాలు, బంధువుల ఇళ్లకు సులువుగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది. అయితే, ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, వయో పరిమితి, ఆదాయ పరిమితులు వంటి అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రభుత్వం త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో చర్చించి మార్గదర్శకాలను ఖరారు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వృద్ధుల జనాభా గణనీయంగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 32.69 లక్షలుగా ఉన్న వీరి సంఖ్య, ఇప్పుడు సుమారు 48 లక్షలకు (12.5 శాతం) చేరినట్లు అంచనా. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వృద్ధుల సంక్షేమానికి చేయూత పెన్షన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తోంది. అయితే, మహాలక్ష్మి పథకంతో ఇప్పటికే టీజీఎస్ఆర్టీసీపై ఆర్థిక భారం పడుతున్న నేపథ్యంలో, సీనియర్ సిటిజన్ల ఉచిత ప్రయాణంతో పడే అదనపు భారం, దానిని భర్తీ చేసే మార్గాలపై ప్రభుత్వం సమీక్ష జరుపుతోంది. అన్ని అంశాలను పరిశీలించి, వివిధవిధానాలు ఖరారు చేసిన తర్వాతే ఈ పథకం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

కరువుపై ప్రత్యేక కేబినెట్‌కు కవిత డిమాండ్

ప్రణాళికతో వ్యవహరించి ఉంటే రైతులకు ఇంతటి ఇబ్బందులు వచ్చేవి కావన్నారు. కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కవిత ఆరోపించారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలిస్తున్నారని, మహబూబ్ నగర్ ప్రాంతానికి నీరు అందకపోయినా కుప్పానికి నీరు వెళ్తోందని విమర్శించారు. సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.తెలంగాణతో పాటు కరువుతో ఇబ్బందులు పడుతున్న దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని ప్రధాని మోదీని కోరారు. రాష్ట్రంలోని కరువు ప్రాంతాల్లో తమ పార్టీ నేతలు పర్యటించి రైతుల సమస్యలను పరిశీలిస్తారని తెలిపారు.జీవో 317పై నిరసన తెలిపిన మహిళా ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని కవిత విమర్శించారు. ఎన్నికల నిర్వహణలో ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థలో శాశ్వత మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు.

'చుట్టమల్లె' డీప్‌ఫేక్..

జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటించిన 'దేవర: పార్ట్ 1' చిత్రంలోని 'చుట్టమల్లె' పాట వీడియోను ఏఐ టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి, అసభ్యకరంగా మార్చి సర్క్యులేట్ చేయడంపై తీవ్ర దుమారం రేగుతోంది. ఈ నీచమైన చర్యపై కథానాయిక జాన్వీ కపూర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది లైంగిక దాడితో సమానమని ఆమె ఘాటుగా స్పందించారు. ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఆమె స్పందిస్తూ, "మహిళలను అభ్యంతరకరంగా చూపించడానికి, వారి అనుమతి లేకుండా కల్పిత కంటెంట్‌ను వ్యాప్తి చేయడానికి టెక్నాలజీని నేరపూరితంగా దుర్వినియోగం చేయడం తీవ్రమైన ఆవేదన కలిగిస్తోంది. ఇది లైంగిక దాడికి పాల్పడటంతో సమానం. నా పరిశ్రమలోని దాదాపు ప్రతి మహిళ ఇలాంటివి ఎదుర్కొంది. ఇప్పుడు ప్రతిచోటా మహిళలు దీనికి గురవుతున్నారు" అని పేర్కొన్నారు. సమ్మతి ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ఎవరైనా ఎన్నిసార్లు సమ్మతి తెలిపినా, ఒక్కసారి 'వద్దు' అని చెబితే దానిని గౌరవించాలని ఆమె స్పష్టం చేశారు. తనకు మద్దతుగా నిలిచిన ఎన్టీఆర్‌తో పాటు ఇతర ప్రముఖులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఈ వివాదంపై మొదట స్పందించింది జూ.ఎన్టీఆర్. అక్టోబర్ 3న ఆయన ఎక్స్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది అసహ్యకరమైన, రోత పుట్టించే, సిగ్గుమాలిన చర్య. ఇలాంటి పనుల కోసం ఏఐను ఉపయోగించడం మాటలకు అందని సిగ్గుచేటు" అని మండిపడ్డారు. ఈ వీడియోను రూపొందించిన, షేర్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరూ ఈ వీడియోను చూడవద్దని, షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. 'మాతృదేవోభవ' అంటూ స్త్రీలను గౌరవించే సంస్కృతిని గుర్తుచేస్తూ, ఏఐ దుర్వినియోగంపై ప్రభుత్వం కఠినమైన నిబంధనలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్టీఆర్, జాన్వీలకు సినీ పరిశ్రమ నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. నటుడు విజయ్ దేవరకొండ దీన్ని "డిజిటల్ లైంగిక దాడి"గా అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడాలని డిమాండ్ చేశారు. చిరంజీవి వంటి సీనియర్ నటులు కూడా వారికి మద్దతు తెలిపినట్లు సమాచారం. 2024లో విడుదలైన 'దేవర' చిత్రంలోని 'చుట్టమల్లె' పాట ఎంతగా పాపులర్ అయ్యిందో తెలిసిందే. అలాంటి ఒక రొమాంటిక్ పాటను అశ్లీలంగా మార్ఫింగ్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అనుమతి లేకుండా మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు ఏఐ టెక్నాల జీని దుర్వినియోగం చేస్తున్న తీరుపై ఈ సంఘటన మరోసారి తీవ్ర ఆందోళనలను రేకెత్తించింది. ఈ డీప్‌ఫేక్ సంస్కృతిపై కఠినమైన చట్టాలు, నియంత్రణ అవసరమనే వాదన బలంగా వినిపిస్తోంది.

జాన్వీ విడుదల చేసిన పూర్తి ప్రకటన ఇదే..

మహిళల అంగీకారం లేకుండా, టెక్నాలజీని నేరపూరితంగా ఉపయోగించి వారిని ఒక వస్తువుగా చూడటం, కల్పిత కంటెంట్‌ను సర్క్యులేట్ చేయడం తీవ్రమైన ఉల్లంఘన. ఇది దాడాపు లైంగిక దాడితో సమానం. నేను పనిచేస్తున్న ఇండస్ట్రీలో దాదాపు ప్రతి మహిళ ఏదో ఒక రూపంలో దీన్ని ఎదుర్కొంది. ఇప్పుడు ప్రతిచోటా మహిళలు దీనికి బాధితులుగా మారుతున్నారు.

ఒక మహిళ శరీరం పట్ల అంగీకారం, ఎంపిక, గౌరవం అనేవి మానవత్వపు ప్రాథమిక భావనలలో ఉండాలి. కానీ, ఎందుకో ఇప్పటికీ వాటిని సంక్లిష్టమైన విషయాలుగా పరిగణిస్తున్నారు. నిజానికి అవి కాదు. ఒక మహిళ ఐదు రోజులు 'సరే' అని చెప్పి, ఆరో రోజు 'వద్దు' అని చెబితే, ఆ 'వద్దు'ను గౌరవించాలనే సూక్ష్మమైన విషయం కూడా కొందరికి ఇంకా అర్థం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆమె మినీస్కర్ట్ వేసుకుంటే, ఎవరికో ఆమె స్కర్ట్ కింద కెమెరా పెట్టి, అసభ్యకరమైన యాంగిల్స్‌లో ఫొటోలు తీసి, ఆమె శరీరాన్ని దోపిడీ చేసే హక్కు ఇచ్చినట్టు కాదు. ఒక మహిళ దేనికి సౌకర్యంగా ఉంటుంది, ఎక్కడ గీత గీస్తుంది, తన శరీరంతో ఏం చేయాలనుకుంటుంది



అనేవి పూర్తిగా ఆమెకు మాత్రమే సంబంధించిన నిర్ణయాలు. ఇది చాలా ప్రాథమికమైన విషయం. గత కొద్ది రోజులుగా నేను ఎదుర్కొంటున్న AI వీడియోల సమస్యకు, నా కెరీర్ మొత్తంలో నేను వ్యక్తిగతంగా అనుభవించిన వాటికి ఇది చాలా పెద్ద విషయం. ఇది ఒక మహిళగా ఉండటంలోని వాస్తవికతకు సంబంధించినది. సమాజం చూసే చూపు, తీర్పులు, భద్రత కోసం నిరంతరం పోరాడటం, మా హద్దులు ఎప్పుడూ ఇతరుల వ్యాఖ్యానానికి అందుబాటులో ఉంటాయనే భావన. మహిళలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న నిజమైన, శారీరక భయాలను కూడా మనం ఇంకా పూర్తిగా పరిష్కరించుకోలేనప్పుడు, ఇప్పుడు ఈ ముప్పు డిజిటల్ ప్రపంచంలోకి కూడా విస్తరించింది.

దీనికి పరిష్కారం 'మీ కూతురిని కాపాడుకోండి' అని చెప్పడం మాత్రమే కాదు. అసలు ఇతరుల హద్దులను ఉల్లంఘించే హక్కు తమకుందనే భావనను పెంచే పెంపకాన్ని కూడా మార్చాలి. ఏది తప్పు, ఏది ఒప్పు అని స్పష్టంగా చెప్పగల నైతికత, వెన్నెముక ఉన్న ఆదర్శవంతమైన పురుషుల నుంచే ఆ మార్పులో కొంత భాగం వస్తుంది.

తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి అవుతాడు

బీసీల హక్కుల కోసం మాట్లాడే ధైర్యం రాహుల్ గాంధీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి అవుతాడని ఘంటాపదంగా చెబుతున్నా. రాహుల్ గాంధీ, ఖర్గే ఇచ్చిన ధైర్యంతో బీసీ ముఖ్యమంత్రి అవుతాడని చెబుతున్నా. రాహుల్ భారత్ జోడో యాత్రతో ఎవరు ఎంతో వారికి అంత రాహుల్ గాంధీ నినాదం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 55 శాతానికి పైగా సర్పంచ్‌లను చేశాం. మున్సిపల్ ఎన్నికల్లో 58 శాతం బీసీలకు సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. మంత్రివర్గంలో, ఎమ్మెల్సీల్లో, కార్పొరేషన్లలో బీసీల సంఖ్యను పెంచుతాం. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క, మంత్రుల సహకారంతో కుల సర్వే నిర్వహించి డాక్యుమెంట్ ఇచ్చాం.



బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు దద్దమ్మలు

బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు దద్దమ్మలు. మోదీ, అమిత్ షా దగ్గరికి వెళ్ళి చెప్పే దమ్ము, ధైర్యం దద్దమ్మలకు లేదు. కుల సర్వే సాకారం అయి ఉంటే యావద్దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా ఉండేది. కేంద్ర సర్వేలో 10వ కాలమ్‌లో ఎస్సీ, ఎస్టీ ఇచ్చి ఓబీసీ కాలమ్ ఎత్తేశారు. బీసీ వంచన చేస్తున్న మోదీ. తెలంగాణ పిలుపు కేంద్రానికి కనువిప్పు కావాలి. మోదీ గద్దె దిగే టైం వచ్చింది.

అధికారంలోకి రాగానే కుల సర్వే

రాహుల్ ప్రధాని కావడం తథ్యం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కుల సర్వే నిర్వహిస్తాం. కులాలను పక్కనపెట్టి బీసీలు ఏకం కావాలి. పోరాడితే పోయేదేమీ లేదు. భవిష్యత్ తరాల కోసం పోరాటం చేయాల్సిన అవసరం.



కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు

గతంలో ప్రతిపాదించిన పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించింది. పంజాగుట్ట–బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది.

కొత్త ప్రణాళిక ఇదే..

తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ–మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది.

ప్రణాళిక మార్పునకు కారణాలు

కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్–సిటి ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. ప్యాకేజీ కింద అంచనా వ్యయం మొదట రూ. 826 కోట్లు కాగా, తర్వాత అది రూ. 1,090 కోట్లకు పెరిగింది.అయితే, ఈ ఏడాది ఆగస్టులో కేబీఆర్ పార్క్ చుట్టూ క్లాక్‌వైజ్ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. నిర్మాణ పనుల కోసం తాత్కాలికంగా మొదలుపెట్టిన ఈ విధానం వల్ల ట్రాఫిక్ కదలికలు మెరుగుపడినట్లు అధికారులు గుర్తించారు. దీంతో, తొలుత ప్రతిపాదించిన అన్ని గ్రేడ్ సెపరేటర్లు అవసరమా అనే దానిపై పునరాలోచనలో పడ్డారు. దీనికి తోడు, పాత ప్రాజెక్టుకు పర్యావరణ, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదురయ్యాయి. కేబీఆర్ పార్క్ ఎకో–సెన్సిటివ్ జోన్ పరిధిలో చెట్ల నరికివేత, తరలింపుపై స్టే రావడంతో పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ తన ప్రణాళికను సవరించింది.ప్రస్తుతానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినప్పటికీ, ఇది తుది నిర్మాణ ప్రణాళిక కాదు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ఇంజనీరింగ్ డిజైన్లు, సవరించిన వ్యయ అంచనాలు ఇంకా సిద్ధం కావాల్సి ఉంది. అనంతరం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపి, ఈపీసీ కమిటీ, జీహెచ్ఎంసీ జనరల్ బాడీ ముందు ఉంచుతారు. ఈ మార్పులతో హైదరాబాద్‌లోని అతిపెద్ద రోడ్డు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులలో ఒకటైన హెచ్–సిటి స్వరూపం గణనీయంగా మారనుంది.

2029 నాటికి పేదలందరికీ ఇళ్లు

తెనాలి, అక్టోబర్ 4 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. అత్యాధునిక 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో వేగంగా, పటిష్టంగా, తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో, ఏకంగా 9 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు పట్టాభిషేకం చేయాలని సంకల్పించింది. ఈ మహాయజ్ఞంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదివారం శంకుస్థాపన చేశారు.

దేశానికే ఆదర్శం 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ

ఈ గృహ నిర్మాణ యజ్ఞంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీబీఆర్ఐ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బుర్రిపాలెంలో రూ.14 కోట్ల వ్యయంతో 177 ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్‌లకు అధికారులు టెక్నాలజీ గురించి వివరించారు.

ఈ విధానంలో కేవలం 10 రోజుల్లోనే ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఇది ఎంతో పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ ఇళ్లలో బయటి వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, ఇది పేదలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో చేపడుతున్న ఈ 3డీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు.

9 లక్షల ఇళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలకు సొంతిల్లు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75 వేల ఇళ్లు మాత్రమే ఉండగా, తన విజ్ఞప్తి మేరకు కేంద్రం 3 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని చెప్పారు. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలోపే మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని, మొత్తంగా 9 లక్షల ఇళ్లకు కేంద్రం సహకరిస్తోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఇళ్లను రద్దు చేశారని, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు.

సైనింగ్ ఆంధ్రాగా ఏపీ: శివరాజ్‌సింగ్ చౌహాన్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఇక సైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్‌డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రాగా మారబోతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్పం గొప్పదని ప్రశంసించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్నారని, రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు సుఖంగా ఉండాలనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్.. ఒక లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, వారికి నూతన వస్త్రాలు అందించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు.



మహిళల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోం

చెన్నై, అక్టోబర్ 4 (సింగిడి)

తన గురించి ఏం మాట్లాడిన భరిస్తాను, కానీ మహిళల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌ను తమిళనాడు సీఎం విజయ్ హెచ్చరించారు. టీవీకే ఎమ్మెల్యే అభ్యర్థి సత్యభామపై స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై సీఎం నిప్పులు చెరిగారు. ధారాపురం నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో టీవీకే అభ్యర్థి సత్యభామకు మద్దతుగా విజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. సత్యభామను కించపరిచేలా స్టాలిన్ మాట్లాడడం సరికాదన్నారు. రాబోయే ఉప ఎన్నికలో డీఎంకే, దాని మిత్రపక్ష పార్టీలకు ఓటు వేయడమంటే మహిళలను కించపరి చినట్టే అని పేర్కొన్నారు. సత్యభామను ఉద్దేశించి నీచంగా మాట్లాడిన స్టాలిన్‌కు బుద్ధి చెప్పాలన్నారు. స్టాలిన్ ఒక్కరే కాదు.. డీఎంకేకు చెందిన పలువురు నేతలు బహిరంగ వేదికలపై మహిళలను అవమానించేలా మాట్లాడుతున్నారని సీఎం విజయ్ మండిపడ్డారు

ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

న్యూఢిల్లీ, (సింగిడి)

ఫ్లైదుబాయ్ విమానం హైజాక్ యత్నం కేసులో నిందితుడైన కోపైలట్ హమామ్ అల్–హమామీ విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. ఉద్దేశపూర్వకంగానే విమానాన్ని కూల్చివేయాలని ప్రయత్నించానని అంగీకరించాడు. చావంటే తనకు ఏమాత్రం భయం లేదని దర్యాప్తు అధికారులతో స్పష్టం చేశాడు. ఇజ్రాయెల్‌కు వెళ్తున్న ఎఫ్ జెడ్ 1073 విమానంలో పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి, ఆ తర్వాత తన పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు హమామ్ ఒప్పుకున్నాడు. ప్రార్థన చేసుకుంటానని చెప్పి కెప్టెన్ దృష్టి మరల్చి, విమానంలోని గొడ్డలితో దాడికి యత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటనపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా దర్యాప్తు బృందాలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. హమామ్ యూఏఈలో జన్మించాడు. అతడి తండ్రి ఒమన్‌కు, తల్లి సిరియాకు చెందినవారు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతను ఒమన్, సిరియా, మొరాకోలలో నివసించాడు. సిరియాలో ఎక్కువ కాలం నివసించినందున, అక్కడి సుదీర్ఘ అంతర్యుద్ధం సమయంలో అతను ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై (రాడికలైజ్) ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అతని సోషల్ మీడియా ఖాతాల్లో వేలకొద్దీ ఉగ్రవాద సంబంధిత పోస్టులు, సందేశాలను అధికారులు గుర్తించారు. అయితే, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న విషయాన్ని మాత్రం అతను ఇంకా వెల్లడించలేదు.

తెలంగాణలో శ్వేత విప్లవం

శ్వేత విప్లవం 2.0ను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో సుమారు రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్‌కు భూమిపూజ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ కేవలం పారిశ్రామిక ప్రాజెక్టు మాత్రమే కాదని, తెలంగాణ పాడి రైతుల ఆర్థిక భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాబోయే 18 నెలల్లో ప్లాంట్ నిర్మాణం పూర్తిచేసి, స్థానిక మహిళలు, యువతకు ఉపాధి కల్ప

పేదల దాహార్తి తీర్చేందుకు సహకరించిన దాత డాక్టర్ సంపత్ కుమార్



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): జిల్లా పరిధిలోని తాండూర్ పట్టణంలోని రెండో వార్డ్ బుడగ జంగం కాలనీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ పూర్తి సహకారంతో బోరును తవ్వించారు. చాలా రోజులుగా బుడగ జంగం కాలనీలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండగా మోదెం కృష్ణ విషయాన్ని డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సానుకూలంగా స్పందించిన డాక్టర్ సంపత్ కుమార్ బోరు వేసేందుకు ఆర్థిక సహాయం అందించారు. దీంతో బుడగ జంగం కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కార్యదర్శి బుడగజంగం వెంకటేష్, సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్, వార్డు కౌన్సిలర్ రమేష్, బుడగ జంగం మోడెం కృష్ణ, మోడం దత్తు, మోడేం రమేష్, రుద్రాక్షల దస్తప్ప, రుద్రాక్షల బాబు, వాన రాసి శేఖర్, శాంతి కుమార్, అంజిలప్ప పాల్గొన్నారు.

లక్ష్మీ నగర్ కాలనీలో నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు



- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పర్యవేక్షణలో ట్రాన్స్ఫార్మర్లు బిగింపు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లక్ష్మీ నగర్ కాలనీలో నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో, శంబీపూర్ కృష్ణ పర్యవేక్షణలో, నాచారం మురళి యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గి, స్థానిక ప్రజలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాలనీవాసులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, సహకరించిన నాయకులు, విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ ఈ ప్రసూన, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, మిద్దెల బాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సరిగారి ధర్మారెడ్డి తో పాటు కాలనీవాసులు ధిల్లేశ్వరరావు, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, సత్య చారి, నారాయణ, రామారావు పాల్గొన్నారు.

బీరంగూడ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



అమీన్‌పూర్, అక్టోబర్ 4 (సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్ శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఐఏఎస్)ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ మాట్లాడుతూ.. బీరంగూడ పరిధిలోని పలు ప్రధాన కాలనీల్లో అంతర్గత రోడ్లు పూర్తిగా గుంతలమయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి చేరుతోందని, వర్షాలు పడిన సమయంలో కాలనీలు జలమయమై దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల్లో స్థానికులు, మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలలో తక్షణమే తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను కూడా మెరుగుపరచాలని కోరారు. అనంతరం ఈ సమస్యలపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ సానుకూలంగా స్పందించారు. బీరంగూడ పరిధిలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ పనులు, వీధి దీపాల ఏర్పాటును పూర్తి చేసి కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఘనంగా ఆరుద్రాష్టమి వ్రతం

వ్రత క్రతువుకు హాజరైన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి

2700 మంది మహిళలతో సామూహిక వ్రతం



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 4 (సింగిడి): సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాడిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణ లో ఆరుద్రాష్టమి వ్రత క్రతువు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. అరుద్రాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. 2700 మంది మహిళలతో సామూహిక ఆరుద్రాష్టమి వ్రతాన్ని నిర్వహించారు. నిర్మలా జగ్గారెడ్డి సైతం ఈ వ్రతం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆరుద్రాష్టమి మహత్యం, అమ్మవారి విశిష్టత, పూజా విధానాలను నిర్వాహకులు భక్తులకు వివరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలతో ఫసల్‌వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగేరి శ్రీహరి, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ ప్రాధాన్యత

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఉస్మాన్‌నగర్ బి-మ్యాక్ సొసైటీలో సీసీ రోడ్డు, మంచినీటి సరఫరా ప్రారంభించిన ఎమ్మెల్యే
- పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పనిచేస్తా: మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్





రామచంద్రాపురం, అక్టోబర్ 4 (సింగిడి): ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ నగర్ బి-మ్యాక్ సొసైటీ కాలనీలో మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్ సొంత నిధులతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును, ఇంటింటికీ రక్షిత మంచినీటి సరఫరాను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. ప్రధానంగా అంతర్గత రహదారులు, స్వచ్ఛమైన తాగునీరు, డ్రైనేజీ, విద్యుద్దీపాలు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పనుల్లో రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం తన సొంత నిధులతో ముందుకు వచ్చి అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కాలనీల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్ మాట్లాడుతూ... "నేను కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో స్థానిక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నాను. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయం. కాలనీలో రోడ్లు, తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సొంత ఖర్చులతో సీసీ రోడ్డు నిర్మాణం, ఇంటింటికీ మంచినీటి కనెక్షన్ ఏర్పాటు పనులు పూర్తి చేయించాను. రాబోయే రోజుల్లో కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సహకారంతో కాలనీలో మిగిలిన సమస్యలను పరిష్కరించి, ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీకి రక్షిత తాగునీరు అందించడంలో నిరంతరం సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్‌కు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న చిట్టి ఉమేష్‌కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, రాములు గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు కాలనీప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యం, అభివృద్ధియే సాక్ష్యం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (సింగిడి): ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా చేపడుతున్న అభివృద్ధిలో భాగంగా 277 – మహాదేవపురం డివిజన్‌లోని షిరిడి హిల్స్ లో సుమారు 82.50 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు, బీటీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహదేవపురం డివిజన్‌లోని షిర్డీ హిల్స్ కాలనీలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, పార్కుల అభివృద్ధికి, డివైడర్ల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో 80 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులను అభివృద్ధిలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి త్రాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మహదేవపురం డివిజన్ లోని అన్ని కాలనీలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, కోశాధికారి బాలకిషన్, సలహాదారులు పీవీఆర్ యశస్వి, మధుసూదన్, ఉపాధ్యక్షులు బ్రహ్మారెడ్డి, వేణుగోపాల్ చారి, రాజేష్, సభ్యులు శివ, రవి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) స్పష్టం చేశారు. పరిగి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ పార్థసారథి పంతులు అధ్యక్షతన నిర్వహించిన పీ ఏ సీ ఎస్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా రైతులకు అందుతున్న సేవలు, సహకార సంఘ కార్యకలాపాలు, సంక్షేమ కార్యక్రమాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రైతులకు కావాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాలని, విత్తనాలు, రుణాలు సహా ఇతర వ్యవసాయ సదుపాయాలను సకాలంలో అందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం రైతులకు రూ. 10 లక్షల విలువైన చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పీ ఏ సీ ఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ రాజపుల్ల రెడ్డి, డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యత

- పరిశుభ్రత, పౌష్టికాహారం, తాగునీరు, మౌలిక వసతులపై ప్రత్యేకదృష్టి సారించాలి
- అవసరమైన మరమ్మతులు, సదుపాయాల కోసం అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 4 (సింగిడి): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, పౌష్టికాహారం, సురక్షితమైన తాగునీరు, అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, మరమ్మతుల అవసరాలు, విద్యార్థుల భద్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులు, జిల్లా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీ, నిల్వ, పంపిణీలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే వసతి గృహాల్లో తగిన గాలి, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి గదిలో అవసరమైన ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సదుపాయాలు సక్రమంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో మరుగుదొడ్లు, స్నానపు గదులు, తలుపులు, రన్నింగ్ వాటర్ తదితర సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమయ్యే పనులకు సంబంధించి పూర్తి వివరాలతో అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ప్రిన్సిపాళ్లు, జిల్లా కోఆర్డినేటర్లను ఆదేశించారు.

విద్యార్థులు రాత్రి వేళల్లో కూడా సురక్షితంగా సంచరించేలా రెసిడెన్షియల్ పాఠశాలల క్యాంపస్ పరిసరాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకునేలా, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల జిల్లా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ గా మహమ్మద్ ఉస్మాన్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (సింగిడి): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ఉస్మాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మహమ్మద్ ఉస్మాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత రెడ్డి మహమ్మద్ ఉస్మాన్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డీసీసీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీ సయ్యద్ షఫీ, సీనియర్ నాయకులు సంపంగి వెంకటేష్, పాషా భాయ్, సయ్యద్ ఆరిఫ్, ఎండీ నసీర్, ఎండీ అజీమ్, ఎండీ సల్మాన్, తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాల కొండాపూర్ మండల సదస్సు విజయవంతం

- అక్టోబర్ 6న హైదరాబాద్‌లో జరిగే ఎంఎస్ఎఫ్ జాతీయ విద్యార్థి సదస్సును విజయవంతం చేయాలి



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): గౌరవ పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాల మండల సదస్సును నిర్వహించారు. మండల ఎంఆర్‌పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు ఎర్రోళ్ల సిమోన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు, అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ విద్యార్థి సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి రామారపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షులు మైసగల్ల బుచేంద్ర మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కోసం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయిలో సంఘాలను పటిష్టం చేస్తూ ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. రామారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాలను బలోపేతం చేసి, మాదిగల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎంఎస్ఎఫ్ జాతీయ విద్యార్థి సదస్సుకు విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని కోరారు.

మైసగల్ల బుచేంద్ర మాదిగ మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో ఎంఆర్‌పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేసుకుని, గ్రామస్థాయిలో ఉద్యమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 6న హైదరాబాద్‌లో జరిగే ఎంఎస్ఎఫ్ జాతీయ విద్యార్థి సదస్సును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దేవరంపల్లి అశోక్ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎంఆర్‌పీఎస్ కార్యక్రమాలను మండలంలోని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి, మాదిగల హక్కుల కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేస్తూ, యువత మరియు విద్యార్థులను ఉద్యమ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని అన్నారు. అలాగే అక్టోబర్ 17న అమరావతిలో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు కొండాపూర్ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దేవరంపల్లి అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జార్జ్, ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శులు రాజు, ఎల్. సతీష్, సామ్రాట్, గోవర్ధన్, మండల ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్ఎఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తల్లీ ఇద్దరు పిల్లలతో బావిలో దూకి ఆత్మహత్య



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): కుటుంబ కలహాలతో ఓ మహిళ తన ఇద్దరు పిల్లలను బావిలోకి తోసి తానూ దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తుల కథనం ప్రకారం శుక్రవారం ఉదయం భర్త రాజుతో గొడవ పడిన భార్య మమత (30) కూతురు జనశ్రీ (6) కుమారుడు సాకేత్ ((8) ను తీసుకుని అదేరోజు ఇంట్లో నుంచి వెళ్ళింది. ఈ నేపథ్యంలో ఆచూకీ కోసం గాలిస్తుండగా సోమన్ గూర్తి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిదగ్గర శనివారం ఉదయం చెప్పులు, బ్యాగు కనపడడంతో అనుమానంతో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు భావించారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బావిలో గాలింపు చేపట్టారు. దింతో తల్లి మమత, కూతురు జనశ్రీ, కుమారుడు సాకేత్ మృతదేహాలను బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. ఈ సమాచారం అందుకున్న సీ ఐ కొండల్ రెడ్డి, ఎస్సై భరత్ రెడ్డి, లు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సత్యనారాయణ కాలనీలో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం



కీసర, అక్టోబర్ 4 (సింగిడి): ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్, సత్యనారాయణ కాలనీ రోడ్ నంబర్ 5లో డ్రైనేజీ వాటర్ లీకేజీ కారణంగా ఒక ప్లాట్ నీరు నిలిచిపోయి చెరువులా మారిన విషయాన్ని సత్యనారాయణ కాలనీ యునైటెడ్ వెల్ఫేర్, కల్చరల్ అసోసియేషన్ వారు సంబంధిత నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్ప శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జీవన్ రెడ్డి, టీజేస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పనులు చేయించారు. సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న నాయకులకు సత్యనారాయణ కాలనీ యునైటెడ్ వెల్ఫేర్, కల్చరల్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నం రాజు శ్రీనివాస్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎం. భద్ర నాయక్, ఉపాధ్యక్షులు జి. సాయిలు, బి.ఎన్. చంద్రశేఖర్, కే వెంకటేష్, ఉమాశంకర్ గౌడ్, గోపాల్ రెడ్డి తదితర అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

Editorial

మొదటి గురువు ఎవరు?

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రపంచం ఉపాధ్యాయులను గౌరవిస్తుంది. అయితే ఆ వేడుక వెనుక తరగతి గదులకంటే, పాఠశాలలకంటే ఎంతో పాత ప్రశ్న ఉంది. మొదటి గురువు ఎవరు? దానికి సమాధానం ఒక పురాణ పురుషుడి పేరులోనో, ప్రాచీన విద్యాసంస్థలోనో ఉండకపోవచ్చు. ఒక మనిషి తన అనుభవంతో నేర్చుకున్న విషయాన్ని మరొకరితో పంచుకోవచ్చని తొలిసారి గ్రహించిన క్షణంలోనే దాని సమాధానం దాగి ఉండవచ్చు. పాఠశాలలు ఏర్పడకముందే మనిషి నేర్చుకోవడం ప్రారంభించాడు. అగ్ని, ఋతువులు, జంతువులు, మొక్కలు, నక్షత్రాలు, తన చర్యల ఫలితాలను గమనించాడు. అవసరం, ఆసక్తి, ప్రయత్నం, వైఫల్యం ద్వారా నేర్చుకున్నాడు. అయితే ఒక దశలో తన అనుభవం నుంచి పొందిన అవగాహనను మరొకరికి అందించాలనే ప్రయత్నం మొదలైంది. అనుభవం బోధించగల జ్ఞానంగా మారిన ఆ క్షణమే బోధనకు తొలి రూపం.

ఆ చిన్న మార్పు మానవ నాగరికతలో గొప్ప మలుపు. ఒక వ్యక్తి తెలుసుకున్న విషయం అతనితోనే అంతరించిపోకుండా, మరొకరికి చేరింది. అక్కడి నుంచి జ్ఞానం జ్ఞాపకంగా నిలిచింది, తరతరాలకు అందింది, ప్రశ్నించబడింది, మెరుగుపడింది. మానవ సమాజం కేవలం కొత్త విషయాలను కనుగొనడం వల్లనే ఎదగలేదు; కనుగొన్నదాన్ని తరువాతి తరానికి అందించే సామర్థ్యం వల్ల కూడా ఎదిగింది. అందుకే గురువు అంటే కేవలం సమాచారాన్ని అందించే వ్యక్తి కాదు. ఒక విద్యార్థికి సమాధానం చెప్పడం సులభం. కానీ ఆ సమాధానం వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకునేలా చేయడం అసలైన బోధన. జ్ఞాపకశక్తిని పెంచడం కంటే ఆలోచించే శక్తిని పెంచడం విద్య యొక్క ఉన్నత లక్ష్యం. ఈ తాత్విక అర్థంలో గురువు అజ్ఞానాన్ని సమాచారంతో నింపేవాడు కాదు; అయోమయాన్ని అవగాహనగా మార్చేవాడు.

భారతీయ జ్ఞాన సంప్రదాయంలో గురు–శిష్య సంబంధానికి అందుకే ప్రత్యేకమైన స్థానం ఉంది. గురువు జ్ఞానానికి తుది యజమాని కాదు; శిష్యుడిని స్పష్టత వైపు నడిపించే మార్గదర్శి. ఇందులో ఒక ముఖ్యమైన వైరుధ్యం ఉంది. నిజమైన గురువు శిష్యుడిని తనపై శాశ్వతంగా ఆధారపడేలా చేయడు. చివరికి స్వయంగా ఆలోచించే, ప్రశ్నించే, నిర్ణయించుకునే స్థాయికి తీసుకెళ్తాడు. ఉపాధ్యాయుడు సమాధానం వైపు చూపించగలడు కానీ ఆ సమాధానాన్ని విద్యార్థి తరపున అర్థం చేసుకోలేడు. ఒక పద్ధతిని నేర్పగలడు కానీ ఆలోచనా ప్రయాణాన్ని విద్యార్థి తరపున పూర్తి చేయలేడు. ఒక ప్రశ్నను లేవనెత్తగలడు కానీ దాని సమాధానాన్ని వెతకాల్సింది విద్యార్థే. అందుకే ఉన్నతమైన బోధన విధేయతను కోరదు; ఆలోచనా స్వేచ్ఛను పెంచుతుంది.

ఈ సూత్రం నేటి సమాచార యుగంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక విద్యార్థి నిమిషాల్లో విస్తారమైన సమాచారాన్ని పొందగలుగుతున్నాడు. కృత్రిమ మేధస్సు సమాధానాలు ఇవ్వగలుగుతోంది. డిజిటల్ వేదికలు పాఠాలను వివరించగలుగుతున్నాయి. అయినప్పటికీ సమాచారం పెరగడం వల్ల అజ్ఞానం తగ్గిపోలేదు. అసలు సవాలు ఇప్పుడు సమాచారాన్ని పొందడంలో కాదు; సమాచారంలో నిజాన్ని గుర్తించడం, జ్ఞానాన్ని అవగాహనగా మార్చడం, సరైన నిర్ణయం తీసుకోవడంలో ఉంది.

అందుకే సాంకేతికత పెరుగుతున్న కొద్దీ ఉపాధ్యాయుడి పాత్ర తగ్గిపోవాల్సిన అవసరం లేదు. మారాల్సింది పాత్ర. సమాచారాన్ని చెప్పడంలో యంత్రాలు ముందుకు వెళ్లవచ్చు. కానీ ఏ ప్రశ్న అడగాలి, ఏ సమాచారాన్ని నమ్మాలి, ఆధారాలను ఎలా పరిశీలించాలి, తప్పును ఎలా గుర్తించాలి, భిన్నమైన ఆలోచనలను ఎలా అనుసంధానించాలి అనే సామర్థ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుడి కీలక బాధ్యతగా మిగులుతుంది.

మొదటి గురువు ఎవరు?' అనే ప్రశ్నకు ఒక వ్యక్తి పేరు వెతకడం కంటే, ఆ తొలి బోధనా క్షణం మనకు నేర్పిన విషయాన్ని గుర్తించడం ముఖ్యం. ఒక మనిషి నేర్చుకున్నది అతనితోనే అంతరించిపోకూడదని భావించిన క్షణంలో జ్ఞానం వ్యక్తిగత అనుభవం నుంచి సామూహిక సంపదగా మారింది. అనుభవం జ్ఞానమైంది; జ్ఞానం అవగాహనగా మారింది; ఆ అవగాహన తరువాతి తరానికి చేరింది. అక్కడే నాగరికతకు ఒక ముఖ్యమైన పునాది పడింది.

అందుకే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఒక వృత్తికి మాత్రమే నివాళి కాదు. మనిషి అనుభవాన్ని అవగాహనగా మార్చి, ఆ అవగాహనను తరువాతి తరానికి అందించే ఆ శాశ్వత ప్రక్రియకు గౌరవం. ఒక గురువు జ్ఞానాన్ని మాత్రమే అందించడు; తన తరువాతి తరం మరింత దూరం చూడగలిగేలా చేస్తాడు.

డి జయరాం
srijairamacademy@gmail.com

భవిష్యత్తును ముందే చూపించిన సింగీతం!

సినిమా అంటే తెరపై రెండు గంటల కథ కాదు.. ప్రేక్షకుడు బయటకు వచ్చిన తర్వాత కూడా అతని మనసులో మిగిలే ఆలోచన. తెలుగు సినిమాల దిగ్గజం, లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు సినిమాను అలాంటి ఆలోచనకు వేదికగా మార్చారు. ఆయన సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకుడు కథను మాత్రమే చూడడు.. 'ఓహో.. భవిష్యత్తులో ఇలా ఉంటుందా? మనిషి జీవితం ఎటు వెళ్తుంది? రేపటి ప్రపంచం ఎలా మారుతుంది?' అంటూ తనలో తానే ఎన్నో ప్రశ్నలు వేసుకుంటాడు. అందుకే సింగీతం సినిమా ముగిసినా.. ఆలోచన మాత్రం అక్కడితో ముగియదు.

సింగీతం ప్రయాణం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన విజయగాథ కాదు. చిన్ననాటి నుంచే నాటకాలు, రంగస్థలం, సాహిత్యం, సంగీతం వంటి కళలపై ఆసక్తి పెంచుకున్నారు. భౌతికశాస్త్రం చదివిన ఆయనకు శాస్త్రీయ ఆలోచన, పరిశీలన, ప్రయోగం అనే లక్షణాలు జీవితాంతం వెంట నడిచాయి. దర్శక దిగ్గజం కె.వి.రెడ్డి వద్ద శిష్యరికం ఆయనకు మరో పెద్ద పాఠశాల. 'మాయాబజార్', 'జగదేకవీరుని కథ' వంటి చిత్రాల నిర్మాణ ప్రక్రియను దగ్గరగా చూసిన అనుభవం తర్వాతి ప్రయాణానికి బలమైన పునాది వేసింది. దర్శకుడిగా తొలి అడుగులు వేసినప్పుడు అన్నీ విజయాలే కాలేదు. తొలి ప్రయత్నాల్లో ఎదురైన నిరాశలు ఆయనను వెనక్కి నెట్టలేదు. ఒకసారి పనిచేయని పద్ధతిని మరోసారి మార్చి చూడటం.. ప్రేక్షకుడికి కొత్త అనుభూతి ఇవ్వడానికి మరో మార్గాన్ని వెతకడం.. అదే ఆయన స్వభావంగా మారింది.



అందుకే ఆయన కెరీర్‌లో ప్రతి సినిమా ఒకే మూసలో ఉండదు. 'మయూరి'లో ఓ కళాకారిణి జీవిత పోరాటాన్ని తెరపైకి తీసుకొచ్చారు. 'పుష్పక విమానం'లో మాటలకే పెద్దపీట వేసే సినీ భాషను పక్కనపెట్టి హావభావాలతోనే నవ్వించి, ఆలోచింపజేశారు. 'భైరవద్వీపం'తో జానపద కల్పనకు కొత్త దృశ్యభాషను అందించారు. కమల్ హాసన్‌తో చేసిన పలు చిత్రాలు, రాజ్‌కుమార్‌తో చేసిన ప్రయోగాలు ఆయనకు భాషల సరిహద్దులు లేవని చాటాయి. తెలుగు సినిమాల దిగ్గజం అయినా.. ఆయన ఆలోచనలకు తెలుగు తెర ఒక్కటే హద్దు కాలేదు.

ఆ ప్రయోగాల వెనుక కేవలం వినోదం లేదు.. ఒక పరిశోధనాత్మక తపన ఉంది. ప్రేక్షకుడికి తెలిసినదే మళ్లీ చెప్పడం కంటే, తెలియనిదాన్ని చూపించాలనే ఆరాటం కనిపిస్తుంది. అందుకే ఆయన సినిమాలు చూసినవాడు కేవలం కథను గుర్తుపెట్టుకోడు.. ఆ సినిమా తనలో రేపిన ప్రశ్నను కూడా మోసుకెళ్తాడు. 'ఆదిత్య 369'లో కాలాన్ని దాటిన మనిషిని చూపించడం కావచ్చు.. 'పుష్పక విమానం'లో మాటలేకుండా కథ చెప్పడం కావచ్చు.. 'మయూరి'లో జీవితాన్ని గెలవాలనే పట్టుదలను చూపించడం కావచ్చు.. ఒక్కో చిత్రం ఒక్కో ప్రయోగశాలలా మారింది. ఆ ప్రయోగశాలలన్నీ కలిస్తే ఏర్పడిందే సింగీతం అనే విశ్వవిద్యాలయం.

ఆ ప్రయోగాల పరాకాష్ఠగా నిలిచిన 'ఆదిత్య 369' ఇందుకు అద్దం. మూడు దశాబ్దాలకుపైగా కాలం గడిచినా ఆ సినిమా పేరు, అందులోని కాలయానం, భవిష్యత్తు ఊహలు, శ్రీకృష్ణదేవరాయల కాలంతో చేసిన అనుసంధానం ఇప్పటికీ పలు సందర్భాల్లో గుర్తుకొస్తూనే ఉన్నాయి. అప్పట్లో తెరపై కనిపించిన ఊహలను నేటి తరాలు మరోసారి పరిశీలించుకునే పరిస్థితి రావడం యాదృచ్ఛికం కాదు. ఒక సినిమా విడుదలై కొన్ని రోజులు మాట్లాడుకోవడం సాధారణం. కానీ దశాబ్దాలు గడిచినా కొత్త తరాలు దాని గురించి మాట్లాడటం.. సన్నివేశాలను గుర్తుచేసుకోవడం.. అదే సినిమాకు ప్రత్యేకమైన చిరస్థాయితనం. జనం మర్చిపోని సినిమాలు తీసిన లెజెండరీ డైరెక్టర్‌గా సింగీతం చరిత్రలో నిలిచిపోయారు.

సినిమా వెలుపల ఆయన చుట్టూ ఉన్న బంధాలు, అనుబంధాలు కూడా ఆయన ప్రయాణంలో భాగమే. జీవిత భాగస్వామి లక్ష్మీ కల్యాణి ఆయన సృజనాత్మక ప్రయాణంలో తోడుగా నిలిచారు. వ్యక్తిగత జీవితాన్ని ప్రచారానికి దూరంగా ఉంచుకున్న ఆయనకు కుటుంబం ఒక నిశ్శబ్ద బలంగా నిలిచింది. 2022లో లక్ష్మీ కల్యాణి మరణం ఆయన వ్యక్తిగత జీవితంలో పెద్ద లోటుగా నిలిచింది. ఆ అనుబంధాన్ని స్మరించుకుంటూ ఆయన రచన చేసినట్టు కూడా వార్తా కథనాలు పేర్కొన్నాయి. సంపాదించిన ఆస్తుల కంటే సృష్టించిన ఆలోచనలే ఆయన అసలు సంపదగా మిగిలాయి.

జాతీయ స్థాయి పురస్కారాలు, నంది, కర్ణాటక రాష్ట్ర, ఫిలింఫేర్ వంటి గౌరవాలు ఆయన ప్రతిభకు గుర్తింపు ఇచ్చాయి. కానీ అవార్డుల జాబితా ఆయనను కొలిచే అసలు కొలమానం కాదు. ఒక దర్శకుడికి దక్కే గొప్ప పురస్కారం.. అతని సినిమా కాలాన్ని దాటి ప్రేక్షకుడి జ్ఞాపకాల్లో బతకడం. ఆ అర్థంలో లెజెండరీ డైరెక్టర్ సింగీతం ఇప్పటికే అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఆయన సినిమాలు పాతబడలేదు.. వాటిని చూసే ప్రేక్షకుల తరాలు మాత్రమే మారాయి.

చివరి దశలోనూ ఆయన ఆలోచనలకు వయసు రాలేదు. 94 ఏళ్ల వయసులో 'సింగ్ గీతం' వంటి కొత్త ప్రయోగానికి దర్శకత్వం వహించడం అందుకు నిదర్శనం. శరీరం వయసు చెప్పినా.. సృజనాత్మకత మాత్రం వయసును అంగీకరించలేదు. అందుకే సింగీతం మరణం ఒక దర్శకుడి ముగింపు మాత్రమే కాదు.. తెలుగు సినిమాకు దశాబ్దాలుగా ప్రయోగాలు నేర్పిన ఒక సినీ విశ్వవిద్యాలయం మూసుకుపోయిన క్షణం. కానీ ఆయన తెరిచిన ఆలోచనల తలుపులు మాత్రం మూసుకుపోవు. రేపటి తరాలు ఆయన సినిమాలను మళ్లీ చూస్తాయి.. కొత్త ప్రశ్నలు వేసుకుంటాయి.. 'అప్పుడు సింగీతం ఇలా ఎలా ఊహించారు?' అని ఆశ్చర్యపడతాయి. అదే ఆయన అసలైన విజయం. వయసు శరీరానికే.. ఆలోచనకు కాదు. సింగీతం తీసింది సినిమాలు కాదు.. తరాలు మర్చిపోని ఆలోచనలు.

శ్రీశైలం దూడం
ఫ్రీలాన్స్ జర్నలిస్టు
9133947176

పల్లె ఆరోగ్యానికి ప్రాణవాయువు

గ్రామీణ వైద్యులే..!

వేధింపులు ఆపి తక్షణమే శిక్షణ, గుర్తింపు ఇవ్వాలి!

ఆధునిక వైద్య సాంకేతికత ఎంత ఎత్తుకు ఎదిగినా, పట్టణాలలో రూపుదిద్దుకున్న అత్యాధునిక కార్పొరేట్ ఆసుపత్రులు ఎంతగా మెరిసిపోతున్నా.. నేటికీ మన దేశపు ఆత్మ అయిన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య ప్రజల ప్రాణాలకు నిజమైన రక్షణ కవచంగా నిలుస్తున్నది ఆర్ఎంపీ , పీఎంపీ వైద్యులే. భారతదేశంలో గ్రామీణ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ఏ స్థాయిలో ఉందో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అరకొర వసతులతో మూలుగుతుండటం, ప్రభుత్వ వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తుండటం, అత్యవసర సమయాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం నిత్యకృత్యంగా మారింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో పల్లె ప్రజలకు ఏ చిన్న లేదా పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా మొదటి దిక్కు, కొండంత అండ ఆర్ఎంపీ వైద్యులే. అయితే, అహర్నిశలు శ్రమిస్తూ పల్లె ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఈ గ్రామీణ వైద్యుల సేవలను అభినందించాల్సింది పోయి, ప్రభుత్వం, డీఎంహెచ్ఓ, అధికారులు, ఐఎంఏ వర్గాలు కక్షగట్టినట్లు ప్రవర్తిస్తూ, వారిని నేరస్థులుగా చిత్రీకరిస్తూ దాడులు చేయడం, కేసులు నమోదు చేయడం తీవ్రంగా ఖండించదగిన తీవ్రమైన అంశం.



పదేళ్ల ఆచరణాత్మక అనుభవానికి విలువ లేదా?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం రెండేళ్ల ఏఎన్ఎమ్ కోర్సు పూర్తి చేసిన నర్సుకు గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించడానికి పూర్తి అర్హత లభిస్తుంది. మరి అలాంటప్పుడు 5 నుండి 10 సంవత్సరాల పాటు పట్టణాల్లోని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో అనుభవజ్ఞులైన వైద్యుల వద్ద రాత్రింబవళ్లు పనిచేసి, అనుభవజ్ఞుల పర్యవేక్షణలో సకల వైద్య విధానాలపై పరిపూర్ణమైన ఆచరణాత్మక అనుభవాన్ని గడించి గ్రామీణ ప్రాంతాలకు వచ్చి వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను మాత్రం 'వ్యాజ వైద్యులు'గా ముద్ర వేయడం ఎంతవరకు సమంజసమో అధికారులు ఆలోచించాలి. ఏళ్ల తరబడి క్షేత్రస్థాయిలో సంపాదించిన ఆచరణాత్మక అనుభవం కన్నా, కాగితం ముక్కపై ఉన్న డిగ్రీయే గొప్పదా? గ్రామీణ ప్రాంత ప్రజారోగ్య వ్యవస్థలో అనుభవానికి ఉన్న ప్రాధాన్యతను పాలకులతో పాటు ఆరోగ్య శాఖ అధికారులు పూర్తిగా విస్మరించడం వారి సంకుచిత వైఖరికి అద్దం పడుతోంది.

నగర కార్పొరేట్ వైద్యులు అర్ధరాత్రి పల్లెకు రాగలరా?

పట్టణాల్లోని పెద్ద పెద్ద ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో లక్షలకు లక్షలు అప్పులు చేసి కుమ్మరించి, డిస్ఫార్జ్ అయి ఊరికి వచ్చిన రోగులకు చివరికి వైద్య సేవలు కొనసాగించాల్సింది గ్రామీణ వైద్యులే. కార్పొరేట్ డాక్టర్లు రాసి ఇచ్చిన అత్యవసర లైఫ్‌సేవింగ్ ఇంజెక్షన్లు ఇవ్వాలన్నా, ఎన్ఎస్ , డిఎన్ఎస్ గ్లూకోజ్ బాటిళ్లు ఎక్కించాలన్నా, సర్జరీల తదనంతర డ్రెస్సింగ్‌లు చేయాలన్నా పల్లెటూర్లలో ఆర్ఎంపీలు తప్ప మరొకరు అందుబాటులో ఉండరు. కార్పొరేట్ వైద్యులు రాసిన మందులు ఆర్ఎంపీలు రోగులకు అందిస్తే రాని నష్టం, అదే ఆర్ఎంపీలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స చేస్తే ఏ రకంగా ప్రమాదకరంగా మారుతుందో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అర్ధరాత్రి వేళ పల్లెటూర్లలో ఎవరికైనా ఆరోగ్యం క్షీణించి ప్రాణాపాయ స్థితి ఏర్పడితే ఏసీ గదుల్లో పడుకునే కార్పొరేట్ డాక్టర్లుగానీ, ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లుగానీ పరిగెత్తుకుంటూ రాగలరా? ఆ క్లిష్ట సమయంలో పిలవగానే వచ్చి, అతి తక్కువ ఖర్చుతో ప్రాథమిక చికిత్స అందించి రోగి ప్రాణాలను నిలబెట్టేది ఈ గ్రామీణ వైద్యులే కదా!

50 శాతాల కమీషన్ల కోసం కార్పొరేట్ ఆసుపత్రుల కక్కుర్తి!

పట్టణాల్లో వెలిసిన పెద్ద పెద్ద ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల యజమానులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి పల్లెల్లో ఉండే ఆర్ఎంపీల చుట్టూ రోజూ తిరుగుతున్నారనేది నిత్య సత్యం. తమ ఆసుపత్రులకు రోగులను పంపిస్తే ఏకంగా 50 శాతం కమీషన్లు ఇస్తామని ఆశచూపుతూ, ప్రత్యేక ఏజెంట్లను రంగంలోకి దింపి ఆర్ఎంపీల క్లినిక్‌ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల చుట్టూ ఆర్ఎంపీలు తిరగడం లేదు, ఆ కార్పొరేట్ వ్యాపారులే తమ కమీషన్ల కక్కుర్తి కోసం ఆర్ఎంపీల చుట్టూ తిరుగుతున్నారు. ఈ వ్యాపార కమీషన్ల దందాను వ్యతిరేకిస్తూ, పేద గ్రామీణ ప్రజల జేబులు ఖాళీ కాకుండా కాపాడుతున్న ఆర్ఎంపీలను దెబ్బతీయడానికే పెద్ద వైద్యుల సంఘాలు (ఐఎంఏ), ఆరోగ్య శాఖలోని కొందరు అధికారులు కలిసి కుట్రలు పన్నుతున్నారు.

జీవోలు కాగితాలకే పరిమితం చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యమే!

గ్రామీణ వైద్యుల సేవలను గుర్తించి, వారికి తగిన శిక్షణనిచ్చి అధికారికంగా ప్రాథమిక వైద్యానికి గుర్తింపు కల్పిస్తామని గతంలోనే ప్రభుత్వం స్పష్టమైన జీవో (జీ.ఓ.నం 1273/429) జారీ చేసింది. కానీ ఆ జీవోను కార్యరూపంలోకి తేకుండా ఏళ్ల తరబడి నాన్చడం పాలకుల అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిదర్శనం. సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకుండా, తనిఖీల పేరుతో దాడులు చేయించడం, కేసులు నమోదు చేయించి వేధింపులకు గురిచేయడం ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం తగదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఆరోగ్య శాఖ ఇప్పటికైనా తన తీరును మార్చుకోవాలి.

కావాల్సింది కక్షసాధింపు కాదు.. తక్షణ శిక్షణ, అధికారిక గుర్తింపు!

గ్రామీణ ప్రాంతాల్లో అత్యల్ప రుసుముతో ప్రజలకు సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు చేయడం అంటే పల్లె ప్రజారోగ్య వ్యవస్థ వెన్నుముకను విరిచేయడమే. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత చర్యలను, వేధింపులను వెంటనే నిలిపివేయాలి. అర్హులైన ఆర్ఎంపీ, పీఎంపీలందరికీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే తక్షణమే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి, వారిని ప్రాథమిక చికిత్స అందించే అధికారిక గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలుగా గుర్తించాలి. పాలకుల నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో పల్లెల నుంచే పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు ఎగిసిపడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు!



వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ 9848559863

అలుపెరుగని కమ్యూనిస్టు

పోరాట యోధుడు మృత్యుంజయుడు

యజుర్వేద శాఖీయులు అయిన పేరేప వంశజులు శ్రీకాకుళానికి ఇరవై కిలోమీటర్ల దూరంలోని పేరేప గ్రామ పరిసరాలలో పురోహితులుగా కాక, దేవాలయ ప్రతిష్ఠలు, కళ్యాణాలు చేయించే వేద పండితులుగా పేరెన్నిక గన్నారు. అలాంటి సనాతన వైదిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, పక్కా కమ్యూనిస్టుగా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు పేరేప మృత్యుంజయుడు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆ త్యాగమూర్తి జయంతి సందర్భంగా, లభ్యం అవుతున్న సమాచారం ఆధారంగా గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం.

పేరేప మృత్యుంజయుడు (అక్టోబర్ 5, 1914 – మే 16, 1950) భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు.
పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో పేరేప వెంకట సుబ్బయ్య, మహా లక్ష్మిలకు 1914, అక్టోబర్ 5 న జన్మించారు. ఆచంటలో మాధ్యమిక పాఠశాల చదువయ్యాక ధవళేశ్వరం వెళ్లి మేనమామ మొక్క పాటి శేషయ్య ఇంట్లో ఉంటూ రాజమండ్రి ప్రభుత్వ మోడల్ సెకండరీ స్కూలులో చదివి, చదువయ్యాక (1933– 34లో) పి.డబ్ల్యు.డిలో రోజు కూలికి మేస్త్రీగా పని చేశారు. 1925 ప్రాంతంలో భానుమతి (1917)ని వివాహ మాడారు.



1936 లో నెక్కంటి నరసింహారావు, మీరా లతో పాటు కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న మీరాతో పాటు బస్సు కార్మికులను సంఘటిత పరచే కార్యక్రమం చేపట్టారు. 1941–42 ప్రాంతంలో యంవియన్ కపర్దిని కూడా మోటారు కార్మిక సంఘ నిర్మాణంలో పాల్గొనేందుకు ప్రోత్సహించారు. 1937–39 కాలంలో కాళీపట్నం రైతుల పోరాటానికి నాయకత్వం వహించిన అల్లూరి సత్య నారాయణ రాజు, ఉద్దరాజు రామం లతో కలిశారు. 1940–42 కాలంలో చినమల్లం గ్రామం వద్ద 60– 70 మంది పార్టీ కార్యకర్తలకు మృత్యుంజయుడు ప్రిన్సిపాలుగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో సైద్ధాంతిక శిక్షణతో బాటు, ఇందుకూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో కొంత మిలటరీ శిక్షణ కూడా యిచ్చారు. మృత్యుంజయుడు...వ్యవసాయ కూలీలతో ఆచంట నుంచి నరసాపురం తహశీల్దారు కార్యాలయానికి 1940లో ఆకలి యాత్ర నిర్వహించారు. 1940–42 మధ్య కొంత కాలం ఆయన జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఏలూరులో జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచి వారు ఆయనను అరెస్టు చేసి, స్థానిక జిల్లా సబ్ జైలులో 15 రోజులు రిమాండులో వుంచారు. 1944 – 45లో జైలు నుంచి విడుదల అయినాక పాలకొల్లులో కాపురం పెట్టారు. నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా వుంటూ, జిల్లా ప్రజానాట్య మండలి అర్గనైజరుగా ఉన్నారు. అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామ మూర్తి, చలం మొదలగు కళాకారులను ప్రజానాట్య మండలిలోకి తెచ్చింది మృత్యుంజయుడే. నెక్కల పూడి సుబ్బాయమ్మ గారితో కలిసి అన్నా చెల్లెలు పాట (బెంగాలులో కరువు) వేదికల మీద పాడే వారు. చావుకు వెరవకురా అన్న పాట తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చండ్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ తదితరులు చెపుతుండే వారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య లతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పోరాటానికి సహాయం కూడ గట్టడానికి పి.సి.జోషి, పుచ్చలపల్లి సుందరయ్యలు వచ్చి ఆయనతో చర్చలు జరిపారు.

మృత్యుంజయుడు నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా, జిల్లా ప్రజానాట్య మండలి అర్గనైజరుగా వున్నారు. రెండవ ప్రపంచ యుద్ధపు చివరి రోజుల్లో బెంగాల్ లో భీకరమైన కరువు, తెలంగాణ రైతాంగ పోరాటం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల కటకట, దొంగ నిల్వలు, దొంగ రవాణా నివారణకు కృషి చేస్తూ, ఆకలి యాత్రలు నిర్వహించారు. బెంగాలు కరువు, తెలంగాణ పోరాటం గురించి అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామమూర్తి, చలం మొదలగు కళాకారులతో కలిసి,
ప్రజానాట్య మండలి ప్రదర్శనలు ఇచ్చేవారు. నెక్కల పూడి సుబ్బాయమ్మతో కలిసి "అన్నా చెల్లెలు" పాట (బెంగాలులో కరువుకు సం బంధించి) వేదికల మీద పాడే వారు. "చావుకు వెరవ కురా" అన్న పాట వేదికల నుంచి గంభీర స్వరంతో పాడడమే కాక, తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చండ్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ చెప్పేవారు. నిజంగా జీవితంలో కూడా ఆయన "చావుకి వెరవని" వ్యక్తి. 1945–46లో పాల కొల్లులో మునిసిపల్ కార్మికుల సమ్మె జయప్రదంగా జరగతంలో ఆయన పాత్ర ఉంది. 1946లోనే సాధారణ ఎన్నికలు జరిగిన క్రమంలో, పార్టీ అభ్యర్థి తరపున పోలింగు ఏజెంటుగా మోటారు సైకిలు మీద నరసాపురం అసెంబ్లీ నియో జకవర్గం అంతా తిరిగారు.
భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య తెలంగాణ పోరాటానికి సహాయం కూడగట్టడానికి వెళ్ళిన సందరంగంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత, పి.సి.జోషి, పి.సుందరయ్యలు ప్రత్యేకంగా ఆయనతో చర్చలు జరిపారు. అంతకుముందు "ప్రజాశక్తి" వార పత్రిక, ద్వైవార పత్రికానున్న సందర్భంగా విరాళాలకి ప్రకటన వచ్చింది. ఆయన తనకి పెళ్లికి అత్తవారిచ్చిన వెండి మరచెంబు, కంచం అమ్మి పంపించారు.
1946లోనే మళ్లీ రహస్య జీవితం మొదలయింది. 1948లో గాంధీజీ హత్య తర్వాత మళ్లీ కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం జరిగింది. విజయవాడలో కమ్యూనిస్టు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల మధ్య ఘర్షణలు జరగగా, అరెస్టు అయి కైకలూరు సబ్ జైలులో దాదాపు 3 నెలలున్నాక తప్పించుకొని మళ్ళీ రహస్య జీవితంలోకి వెళ్ళారు. 1948లో పోలీసు చర్య తర్వాత తెలంగాణ లోనే కాక వెన్నుదన్నుగా వున్న కోస్తా ఆంధ్ర జిల్లాలలోనూ కమ్యూనిస్టు శ్రేణులు ఆత్మరక్షణ చేసుకొనే స్థితిలో పడ్డాయి. పార్టీ ఆదేశం ప్రకారం కామ్రేడ్స్ ఇతర ప్రాంతాలకి తరలి వెళ్ళారు. మృత్యుంజయుడు, సంకు అప్పారావు, మరి కొందరు, ఒరిస్సా వెళ్లేందుకు రాజమండ్రిలో ఒక రహస్య స్థావరానికి చేరారు. ఇంతలో స్థావరం యిచ్చిన వ్యక్తి ప్రభుత్వం యిచ్చే పారితోషికానికి ఆశపడి పోలీసులకి ఆచూకీ యిచ్చాడు. సుందరయ్య 'వీర తెలంగాణ విప్లవ పోరాటం – గుణపాఠాలు" ప్రకారం మిగతా వారిని పంపించి ఆయన ఖమ్మం ప్రాంతంలో పోరాట శ్రేణుల్లో చేరవలసి వచ్చింది.

పట్టుబడిన వారందరూ చిత్ర హింసలకి గురయ్యారు. మృత్యుం జయుడు పట్టుబడిన కబురు తెలిసి అందరూ స్థావరం మార్చుకున్నారు."మా స్థావరం ఆయనకు తెలుసు, వచ్చి మమల్ని కలుసుకోవలసి వుంది. ఆయన ఆ బాధలు భరించినందువల్ల మే బతికిపోయాం" అని రాజేశ్వరరావు, సుందరయ్య చెప్పేవారు. 1950 మే 16 బొమ్మూరు మొట్ట దగ్గర చనిపోయినట్లు పత్రికల సమాచారం ఇచ్చాయి. కాల్చిన యస్.ఐ తనికెల సుబ్బారావు రిటైరై

జమ్మికుంట లెదర్ పార్క్‌కు మళ్లీ జీవం పోయాలి!

24 ఏళ్లుగా మూత.. 500 కుటుంబాల ఉపాధికి గండి

పునరుద్ధరణ కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం



జమ్మికుంట, అక్టోబర్ 4 (సింగిడి): 24 ఏళ్లుగా మూతపడి ఉన్న జమ్మికుంట లెదర్ పార్క్ ను వెంటనే పునరుద్ధరించి సుమారు 500 చర్మ కార కుటుంబాలకు ఉపాధి కల్పించాలని తెలంగాణ లెదర్ పార్క్‌చర్మకారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ–జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ కు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన కోసం చేపడుతున్న పోరాటంలో భాగస్వాములం అవుతామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతె స్వామి తెలిపారు. అక్టోబర్ 9 న జమ్మికుంట స్వాతి గార్డెన్ లో జరిగే 'ఎవరి కులం వారికి అంత వాటా' సభను విజయవంతం చేయాలని శ్రీకాంత్ మహారాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

మానవత్వం చాటుకున్న పీఎంకే ఫౌండేషన్



జమ్మికుంట, అక్టోబర్ 4 (సింగిడి): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేణ శ్యామ్ ఇటీవల జమ్మికుంట పట్టణంలోని ఎఫ్‌సీఐ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ శ్యామ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఫౌండేషన్ నిర్వాహకులు కోరపల్లిలోని మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్యామ్ కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడిగా చుంచు వీరేశం



జమ్మికుంట, అక్టోబర్ 4 (సింగిడి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, మొగుళ్లపల్లి మండల కేంద్రాలకు చెందిన ఎస్ ఎస్ పి సిటీ కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కట్టంగూరి రామ్‌స్వరన్‌రెడ్డి, అధ్యక్షులుగా చుంచు వీరేశం, కార్యదర్శిగా దూలం అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా కట్కూరి సునీల్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఓజ్జా శ్రీనివాస్, కోశాధికారిగా గొర్రె మహేందర్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఓద్ది రవీందర్, కలాల దామోదర్ రెడ్డి, వన్నె కుమార్, దూలం రాము ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చుంచు వీరేశం, కార్యదర్శి దూలం అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘ సభ్యులంతా ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఆపరేటర్ల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని వారు తెలిపారు.

నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీ నియామకం



మానకొండూర్,అక్టోబర్ 4(సింగిడి): టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. ఈ నియామక కార్యక్రమం మానకొండూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్, జిల్లా కార్యదర్శి ఎండి ఇర్ఫాన్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కొత్తకొండ శంకర్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు కోండ్ర సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్ గౌడ్, సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులు పోగుల మహేందర్,ఉపాధ్యక్షులు మోదుంపల్లి రవి, కాంపల్లి అశోక్, ఉండింటి రవి,ప్రధాన కార్యదర్శి బొల్లం నరేందర్, కార్యవర్గ సభ్యులు బోడ అశోక్, కొండ్ర రాజశేఖర్, ఎనగందుల చంద్రయ్య, కొండ్ర సునందు, బొల్లం నిఖిల్, మోదంపల్లి సాగర్,కళ్లెం రాకేష్, కోకిల సునీల్,ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, దళిత సమాజ శ్రేయస్సుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నాయకత్వంలో ఎస్సీ సెల్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి, మండల కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆరోగ్యవంతమైన తెలంగాణే లక్ష్యం

• ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



మానకొండూర్, అక్టోబర్4(సింగిడి): ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాలని ఆయన సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర క్రీడా శాఖ, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఖేలో తెలంగాణ బంధన్ ఛాలెంజ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామానికి ప్రథమ ప్రాధాన్యమివ్వాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిమిషాల పాటు నడక, పరుగు, వ్యాయామం, యోగా, ధ్యానం లేదా తమకు ఇష్టమైన ఏదైనా క్రీడకు సమయాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే సూచించారు. క్రీడలు, వ్యాయామం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. అన్ని వయసుల వారు ఈ ఖేలో తెలంగాణ బంధన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఖేలో తెలంగాణ బంధన్‌లో భాగంగా ప్రజలు తమ 27 సెకన్ల వ్యాయామ రీల్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేసి, మరో తొమ్మిది మందిని ఈ ఛాలెంజ్‌కు ఆహ్వానించాలని సూచించారు. ప్రజలంతా ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి క్రీడలు, వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ క్రీడా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీలు, జిల్లా లైబ్రరీ చైర్మన్, కరీంనగర్ మేయర్ తదితరులు ఖేలో తెలంగాణ బంధన్ ఛాలెంజ్‌ను స్వీకరించాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో విద్యార్థులు, యువతను క్రీడల వైపు మరింతగా ఆకర్షించేలా ఖేలో తెలంగాణ బంధన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడా సంఘాలు, స్థానిక యువజన సంఘాలను భాగస్వామ్యం చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు ప్రత్యేకచట్టం తేవాలి

అన్ని వర్గాల పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమన్యాయం కల్పించాలి

ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



కరీంనగర్, అక్టోబర్ 4 (సింగిడి): కుల, మత ప్రాతిపదికన అమలవుతున్న ప్రస్తుత రిజర్వేషన్ల స్థానంలో అన్ని సామాజిక వర్గాల్లోని పేదలకు ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల ఉద్యమానికి ఓసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 2న ఢిల్లీలోని రాజ్‌ఘాట్ నుంచి సామాజిక ఉద్యమకారుడు ప్రవీణ్ ఆరోరా ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల దేశవ్యాప్త బస్సు యాత్రను తెలుగు రాష్ట్రాల్లో ఓసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని సామాజిక వర్గాల్లోని పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో సమన్యాయం కల్పించడమే తమ సంస్థ లక్ష్యమని రామారావు పేర్కొన్నారు. ఏ సామాజిక వర్గానికి, మతానికి తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఇప్పటికే పొందిన కుటుంబాలకే అవి పునరావృతమవుతున్న నేపథ్యంలో అర్హులైన ఇతర పేదలకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్లను మరిన్ని వర్గాలకు విస్తరించాలనే డిమాండ్లతో 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. దీనివల్ల ప్రతిభావంతులకు అవకాశాలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. అన్ని వర్గాల పేదలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని రూపొందించాలని కోరారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టబద్ధ కమిషన్‌ను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని రామారావు సూచించారు. అవసరమైతే రాజ్యాంగ సవరణపై పార్లమెంట్‌లో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కరివేద నర్సింహారెడ్డి, కొత్తకొండ రవీందర్‌రావు, అండెం రమణారెడ్డి, జిల్లా అంజయ్య, వెన్నమనేని విక్రమసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జాతిని అణగదొక్కితే తిరుగుబాటు తప్పదు!

- రాజకీయ పార్టీల తీరుపై మాదిగ మహాశక్తి ఆగ్రహం
- స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో పెద్దపల్లి ఎంపీ విఫలం
- ఆసంపల్లి శ్రీనివాస్ హెచ్చరిక



గోదావరిఖని, అక్టోబర్ 4 (సింగిడి): రాజకీయ పార్టీల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న మాదిగ జాతి అభ్యున్నతిని అడ్డుకునేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఈ అన్యాయాలను ఇకపై సహించేది లేదని తెలంగాణ మాదిగ మహాశక్తి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఆసంపల్లి శ్రీనివాస్ (వాసు) హెచ్చరించారు. మాదిగ జాతిని అణగదొక్కే ప్రయత్నాలను సమష్టిగా ఎదుర్కొంటూ, అవసరమైతే తిరుగుబాటు ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ప్రెస్ క్లబ్ భవనంలో మాదిగ మహాశక్తి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆసంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల్లో మాదిగలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాదిగల జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఓట్ల కోసం, రాజకీయ పార్టీల బలోపేతం కోసం మాదిగలను వినియోగించుకుంటున్న పార్టీలు, అధికారం, పదవుల పంపిణీ విషయానికి వచ్చేసరికి నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయంగా మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎంపీ పూర్తిగా విఫలమవుతున్నారని శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రాంతం నుంచి రాజకీయంగా ఎదిగిన నాయకులు, స్థానికంగా పరిశ్రమల ఏర్పాటుకు చొరవ చూపి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో ఎంపీ నిర్లక్ష్య వైఖరిని ఇకపై ఉపేక్షించేది లేదని, త్వరలోనే ఈ అంశంపై నిలదీసే కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. మాదిగ జాతి సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం, భవిష్యత్తు తరాలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పించడం కోసం మాదిగ మహాశక్తి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం సంఘటిత ఉద్యమాలు నిర్వహిస్తామని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మాదిగ మహాశక్తి ప్రతినిధులు మడిపల్లి మల్లేష్, ఇంజపూరి పులేందర్, పెద్దల్లి ప్రకాష్, ఆసంపల్లి రవీందర్, ఇరుగు రాల భాగ్యలక్ష్మి, జనగామ స్వప్న, నాతరి ఆదిత్య, పల్లె ప్రశాంత్, సందీప్‌తో పాటు జిల్లా కమిటీ నాయకులు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్ల నమోదులో పార్టీ నాయకులు సమన్వయంతో పాల్గొనాలి





- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలి
- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ యండమూరి లేఔట్ కమ్యూనిటీ హాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ మొదట మన ఇంటి నుంచి ప్రారంభమవ్వాలన్నారు. మన ఇళ్లలోని పట్టభద్రులతోపాటు కాలనీ, డివిజన్ తో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదు చేపించాలి. గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు కూడా తిరిగి ఓటర్ నమోదును చేయించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలి. రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతి ప్రధాన నడిపించినట్లు గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషిచేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ కుత్బుల్లాపూర్ నుంచి సాధించేలా నాయకులు, కార్యకర్తలకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు చందు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పార్టీ అభివృద్ధికి మరింత కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, సంక్షేమ సంఘాల కార్యవర్గ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, మసూద్ అలీ, మూసా ఖాన్, ఇబ్రహీం బేగ్, బోయిని మహేష్, చెట్ల వెంకటేష్, లక్ష్మణ్, నాగేష్, సాయిబాబా, చిన్నా చౌదరి, ప్రవీణ్ పోతినేని, అజయ్, సాజిద్, భాస్కర్ ముదిరాజ్, తౌర్య నాయక్, చందు గౌడ్, జునైద్, సాధుల వేణు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రెడ్‌క్రాస్ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, అక్టోబర్ 4(సింగిడి): జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ పోలింగ్ కేంద్రానికి హాజరై తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు నూతన పాలకవర్గం ఎంపిక కోసం జరిగిన ఎన్నికల్లో సభ్యులు ఆసక్తిగా పాల్గొన్నారు. జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, రెడ్‌క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో ఓటు వేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఆదివాసీల హక్కుల కోసం పోరాటం

భూమి, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకు అండగా ఉంటాం

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజిరెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 4(సింగిడి): ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతామని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజిరెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఆదివాసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలకు భూమి హక్కులతోపాటు విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పోడు భూముల రక్షణ కోసం ఆదివాసీలకు అండగా నిలిచి పోరాడుతామని తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. హక్కుల సాధన కోసం ఆదివాసీ సంఘాలు సమష్టిగా పనిచేయాలని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని జోజిరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం అక్రమ రవాణా ముఠా గుట్టు రట్టు

- రూ. కోట్లలో అక్రమ లావాదేవీలు... 15 మందిపై కేసు
- మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకుంటున్న సిండికేట్ బట్టబయలు
- వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు



భూపాలపల్లి, అక్టోబర్ 4 (సింగిడి): పేద ప్రజల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం సరఫరా చేస్తున్న పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, పొరుగు రాష్ట్రానికి తరలిస్తున్న ఒక పెద్ద అక్రమ రవాణా సిండికేట్ గుట్టును భూపాలపల్లి పోలీసులు రట్టు చేశారు. భూపాలపల్లి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.

మహారాష్ట్ర వ్యాపారితో పరిచయం

భూపాలపల్లి సిఆర్ నగర్‌కు చెందిన మోటం శ్రీనివాస్ (32) ఈ అక్రమ రవాణా వ్యాపారంలో ప్రధాన సూత్రధారిగా వ్యవహరిస్తున్నాడు. మహారాష్ట్రలోని సిరోంచకు చెందిన వీర సేటు అనే రైస్ మిల్లు యజమానితో శ్రీనివాస్‌కు గడిచిన మూడేళ్లుగా పరిచయం ఉంది. వీరిద్దరూ భాగస్వాములుగా ఏర్పడి రేషన్ బియ్యం అక్రమ దందాకు తెరలేపారు. ఈ ఏడాది మే, జూన్, జూలై నెలల్లో ఒక పథకం ప్రకారం భూపాలపల్లితో పాటు చుట్టుపక్కల జిల్లాల్లోని సుమారు 14 మందిని ఏజెంట్లుగా నియమించుకున్నారు.

14 మంది ఏజెంట్ల నెట్‌వర్క్:

గ్రామీణ ప్రాంతాల్లోని పేదల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యం సేకరించడానికి భూపాలపల్లికి చెందిన టేకం రాజబాబు, పవనపు రాజు, వారణాసి శ్రీనివాస్, హేమ నాగేంద్ర, నీలుగొండ రమేష్; కాటారానికి చెందిన బొమ్మ గణపతి, బంధం గౌరయ్య, బొమ్మ లక్ష్మీ మనోహర్ రెడ్డి; మణుగూరుకు చెందిన సుగ్గాల జనార్దన్ రావు, బుర్ర చక్రపాణి, రావుల శ్రీనివాస్; హనుమకొండకు చెందిన గోండా లలిత; కొత్తగూడెంకు చెందిన రవి; అశ్వాపురంకు చెందిన గోకినపల్లి బేబీలను ఏజెంట్లుగా చేర్చుకున్నారు.

కోట్లలో వ్యాపారం... కమిషన్ల దందా:

ఈ ఏజెంట్లు జూన్, జూలై, ఆగస్టు నెలల్లో పేదల వద్ద నుంచి కిలో రూ. 12 చొప్పున సుమారు 3,400 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేశారు. ఆ బియ్యాన్ని సిరోంచలోని వీర సేటు రైస్ మిల్లుకు తరలించి, అక్కడ కిలో రూ. 25 నుంచి రూ. 28 వరకు విక్రయించి భారీగా లాభాలు గడించారు. బియ్యం అందిన తర్వాత వీర సేటు సదరు సొమ్మును నేరుగా ఏజెంట్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేవాడు.

సాక్ష్యాల ధ్వంసం:

ఏజెంట్లు తమకు వచ్చిన డబ్బుల నుంచి 10 శాతం కమిషన్‌ను ప్రధాన నిందితుడు మోటం శ్రీనివాస్‌కు ఇచ్చేవారు. బియ్యం కొనుగోలు సమయంలో వీర సేటు ఇచ్చిన 'పాప్ బిల్లర్' (పాయింట్ ఆఫ్ పర్చేస్ రిసీట్) ఆధారంగా ఏజెంట్ల నుంచి కమిషన్ తీసుకున్న తర్వాత, పోలీసులకు ఆధారాలు దొరక్కుండా ఆ స్లిప్పులను శ్రీనివాస్ చింపివేసేవాడని విచారణలో తేలింది. ఈ కమిషన్ సొమ్ముతో శ్రీనివాస్ జల్సాలు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. పేదల బియ్యాన్ని పక్కదోవ పట్టించి అక్రమ వ్యాపారం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సంపత్ రావు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల కేదారి కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కేఆర్ నాగరాజు

హన్మకొండ, అక్టోబర్ 4 (సింగిడి): ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన లింగాల కేదారి హోటల్ యజమాని దంపతులు లింగాల కేదారి,పుష్పలత కుటుంబానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి హన్మకొండలోని వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో దంపతులను కోల్పోయిన కుటుంబానికి జరిగిన నష్టం ఎంతో బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆకలితో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు లింగాల కేదారి దంపతులు ఎంతో మందికి ఆకలి తీర్చిన గొప్ప మనసున్న దంపతులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయాన్ని అందించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అధికారులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో వార్డును క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం

రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన మట్టి, ఇసుక తొలగింపు



ఆలేరు, అక్టోబర్ 4 (సింగిడి): ఆలేరు మున్సిపాలిటీలోని ఒకటో వార్డును పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దడమే తన ధ్యేయమని వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ అన్నారు. వార్డులోని పాత మున్సిపల్ కార్యాలయం నుంచి దొంతిరి ఫంక్షన్ హాల్ వరకు రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన మట్టి, ఇసుకను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేసి తొలగించారు. పారిశుధ్య పనులను కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ స్వయంగా సందర్శించి పనుల తీరును పరిశీలించారు. రహదారి పై మట్టి, ఇసుక పేరుకుపోవడంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని గుర్తించి ముందస్తు చర్యల్లో భాగంగా వాటిని తొలగించినట్లు ఆమె తెలిపారు. వర్షాలు, ఇతర కారణాలతో రహదారులపై మట్టి, ఇసుక పేరుకుపోయిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు గుర్తించి శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. "ఒకటో వార్డును క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడమే నా లక్ష్యం. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని కౌన్సిలర్ మౌనిక హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గాంధీచౌక్.. కందకం మార్కెట్ రోడ్డులో ప్రయాణం నరకమేనా..?

- ఏళ్ల నాటి సీసీ రోడ్డు గుంతలమయం.. ప్రజలకు తప్పని ఇబ్బందులు
- మార్కెట్ ప్రారంభానికి ముందే రోడ్డు మరమ్మతులు చేపట్టండి



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్, పాతకోట కందకం మార్కెట్ రోడ్డులో ప్రయాణించాలంటే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్డు ప్రస్తుతం గుంతలమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు ఎక్కడ బాగుందో.. ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. కందకం దగ్గర కూరగాయల మార్కెట్ ను గతంలో నూతనంగా నిర్మించిన ప్రారంభం చేయకుండా వదిలివేశారు. కమాన్ చౌరస్తా, మారెమ్మ కుంట ప్రాంతంలోని రోడ్లపై కూరగాయల అమ్మకాలు జరుగుతుండడంతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులతో పాటు ప్రమాదాలను గుర్తించి జిల్లా కలెక్టర్ స్పందించారు. కందకం దగ్గర నిర్మించిన కూరగాయల మార్కెట్ ను ప్రారంభించాలని రెండు, మూడు రోజులుగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేస్తూ పెండింగ్ పనులను చేయిస్తున్నారు. దీంతో ఈ మార్కెట్ ప్రారంభిస్తే నిత్యం ప్రజలు, వ్యాపారులు, రైతులు, వాహనదారుల రాకపోకల రద్దీ పెరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడినా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి గుంతలు క్రమంగా పెద్దవిగా మారుతున్నా శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.

మార్కెట్ ప్రారంభానికి ముందే రోడ్డు వేయండి..

మార్కెట్ కార్యకలాపాలు పెరిగేలోపు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. మార్కెట్ ప్రారంభమైన తర్వాత రాకపోకలు పెరిగితే గుంతల కారణంగా ప్రమాదాలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు పరిస్థితిని పరిశీలించి గుంతలను పూడ్చడమే కాకుండా అవసరమైతే రోడ్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ రోడ్డుపై అధికారులు ఎప్పుడు దృష్టి సారిస్తారో వేచి చూడాలి.

రాష్ట్ర స్థాయి కబడ్డీలో యాదాద్రి బాలికల జట్టు ఘన విజయం

భూపాలపల్లి జట్టుపై 41--29తో గెలుపు



ఆలేరు, అక్టోబర్ 4 (సింగిడి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా బాలికల జట్టు శుభారంభం చేసింది. గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో భూపాలపల్లి జిల్లా జట్టుపై యాదాద్రి భువనగిరి బాలికల జట్టు 41--29 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో 12 పాయింట్ల ఆధిక్యంతో యాదాద్రి జట్టు గెలుపొందింది. మ్యాచ్ ప్రారంభం నుంచే యాదాద్రి భువనగిరి బాలికలు సమన్వయంతో ఆటను కొనసాగిస్తూ ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించారు. చివరి వరకు ఉత్కంఠగా సాగిన పోరులో 41 పాయింట్లు సాధించి భూపాలపల్లి జట్టును 29 పాయింట్లకే పరిమితం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బాలికల జట్టుకు కోచ్‌గా మంగళగిరి నరేష్, మేనేజర్‌గా రాకేష్ వ్యవహరిస్తున్నారు. జట్టు విజయంపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, కోశాధికారి గంధమాల కుమార్, టెక్నికల్ కమిటీ చైర్మన్ చిందం విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పూల చంద్రకుమార్, యాట సందీప్, రేఖ శ్రీ తదితరులు పాల్గొంటున్నారు. తొలి మ్యాచ్‌లోనే విజయం సాధించిన యాదాద్రి భువనగిరి బాలికల జట్టు ఇదే ఉత్సాహంతో తదుపరి మ్యాచ్‌లలోనూ రాణించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



యాదాద్రి ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): యాదాద్రి భువనగిరి జిల్లా కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం భువనగిరి లోని హోటల్ వివేరా లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథుల సమక్షంలో నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కట్కూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి బొడిగం సాయికుమార్, కోశాధికారి బెల్లే శ్రీధర్,నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ మాట్లాడుతూ కాటన్ మిల్లర్లు, ట్రేడర్లు అందరూ ఐక్య మత్యం తో అసోసియేషన్ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యాపారులందరూ ఒకే వేదికపైకి వచ్చి సమస్యలను సమష్టిగా పరిష్కరించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాటన్ పరిశ్రమ అభివృద్ధికి మరియు పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శనం చేశారు. పత్తి రైతులు, మిల్లర్లు మరియు వ్యాపారుల మధ్య సామరస్య వాతావరణం నెలకొనాలని పేర్కొన్నారు. కాటన్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో నూతన కమిటీ ముందుండాలని ఆకాంక్షించారు. నూతనంగా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కట్కూరి నాగభూషణం మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లాలోని కాటన్ మిల్లర్లు మరియు ట్రేడర్ల సంక్షేమానికి, పరిశ్రమ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. నా పై బాధ్యతలు పెట్టిన వారి నమ్మకాన్ని నిలబెడతానని ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీనివాస్ రావు , నందిని శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేగురి వెంకన్న , సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ మరియు వివిధ జిల్లాల నుండి కాటన్ మిల్లర్లు, ట్రేడర్లు, వ్యాపార ప్రముఖులు, శ్రేయోభిలాషులు మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం

ఆర్డీవో వేణుమాధవ్



సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): బాల్యంలోనే చిన్నారులకు పోషకాహారం అందిస్తే వారిలో మానసిక ఎదుగుదల ఏర్పడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని ఆర్డిఓ వేణుమాధవ్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డు మందుల వాడ కమిటీ హాల్లో తొమ్మిదవ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా డిడబ్ల్యూ కందిబండ నరసింహ రావు, స్థానిక కౌన్సిలర్ ఎలుగూరి అలివేలు చంటిబాబుతో కలిసి చిన్నారులకు అన్నప్రాసనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక దృష్టి చూపాలని అన్నారు. అంగన్వాడి సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోషకాహారం ఆరోగ్యం పరిశుభ్రత చిన్నారుల ఎదుగుదలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన బాల్యం బలమైన భవిష్యత్తు అన్న లక్ష్యంతో ప్రతి అంగన్వాడి కేంద్రం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూక్య జ్యోతి,జ్యోతి శ్రీవిద్య, మెడికల్ ఆఫీసర్ వాసవి, భరోసా జ్యోతి , సిడిపిఓ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్ వీరమ్మ, అంగన్వాడి టీచర్లు ఆయాలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ ఆసుపత్రికి కొత్త కళ

100 పడకల స్థాయికి విస్తరణ.. నూతన విభాగం ప్రారంభం...

ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యమే లక్ష్యం

కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



కోదాడ, అక్టోబర్ 4 (సింగిడి): కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. శనివారం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన ఇన్‌పేషెంట్ విభాగాన్ని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.

రూ. 26 కోట్లతో 100 పడకల ఆసుపత్రి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 30 పడకలుగా ఉన్న కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 26 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఆసుపత్రి పునరుద్ధరణతో పాటు నూతన భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే పూర్తయిన ఎగ్జిస్టింగ్ బ్లాక్, ఇన్‌పేషెంట్ విభాగాలను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

అన్నివైద్య సేవలు అందుబాటులోకి..

శనివారం నుంచి ఆసుపత్రిలో అన్ని రకాల ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినందున కోదాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి ఆదేశించారు. రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, లక్ష్మారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెండెం వెంకటరమణ, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, డాక్టర్ సుబ్బారావు, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు, ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజున దళిత మహిళపై దాడి.?



చింతపల్లి, అక్టోబర్ 4 (సింగిడి): మండలంలోని పి.కే మల్లేపల్లి గ్రామంలో గాంధీ జయంతి రోజున గ్రామసభ సందర్భంగా దళిత మహిళపై దాడి జరిగినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. పీకే మల్లెపల్లి గ్రామానికి చెందిన కొప్పోల్ అమర్నాథ్ గౌడ్ గ్రామసభలో గన్నపల్లి మాధవిపై చేయి చేసుకుని, జుట్టు లాగి దాడి చేయడంతో పాటు దూషించినట్లు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామానికి చేరుకుని బాధితురాలిని పరామర్శించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్సై రామమూర్తిని కలిసి నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై దేవరకొండ డీఎస్పీ గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలిస్తున్నామని, త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అయితే నిందితుడు రాజకీయ పలుకుబడి, ఆర్థికంగా బలమైన వ్యక్తి కావడంతో ముందస్తు బెయిల్ పొందే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అరెస్టు చేయకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్ల ఆంజనేయులు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి విజమూరు కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు పోలే లాలయ్య, మాసని పవన్, కొమ్ము సైదులు, ఎర్ర రాకేష్, శ్రీను, ఆరెకంటి జగన్, సీనియర్ నాయకులు మాసాని పెద్దయ్య మాదిగ, సందె ఏసు మాదిగ, కురుమేటి వెంకటరమణ మాదిగ, ఎర్ర వెంకటయ్య మాదిగ, ఇంజమూరి రవి మాదిగ, ఆరెకంటి యాదయ్య, కురుమేటి కృష్ణయ్య మాదిగ, ఎర్ర కిరణ్ మాదిగ, ఆరెకంటి మురళి మాదిగ, ఏర్పుల దవలయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, ఎలిమినేటి నరసింహ, ఊరే కొండలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

నల్ల భూపాల్‌రెడ్డి



కోదాడ, అక్టోబర్ 4 (సింగిడి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్‌లో విద్యార్థులపై లాఠీచార్జి చేసి కేసులు నమోదు చేసిన ప్రభుత్వం పట్టభద్రులను ఓటు అడిగే హక్కు లేదన్నారు. రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ విషయంలోనూ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 6,700 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కేసీఆర్ హయాంలో 21,770 మెగావాట్లకు పెంచారని తెలిపారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని భూపాల్‌రెడ్డి సూచించారు. అనంతరం ఓటరు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. గ్రామాల వారీగా పట్టభద్రులను గుర్తించి అర్హులైన వారితో ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు హంగు ఆర్భాటాలు వద్దు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 4 (సింగిడి): సంక్షోభంలో వ్యవసాయ రంగం, కష్టాల్లో రైతులు, ఆర్థిక అనిశ్చితితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తన జన్మదిన వేడుకలను హంగు, ఆర్భాటాలకు దూరంగా నిర్వహించాలని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తన జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఎలాంటి ఆడంబర కార్యక్రమాలు నిర్వహించకుండా సామాజిక సేవా కార్యక్రమాలకు పరిమితం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అనారోగ్యంతో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకు అండగా నిలిచేలా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు, వైద్య పరీక్షల కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు కూడా ఆర్థిక అనిశ్చితి కారణంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో జన్మదిన వేడుకలకు భారీగా ఖర్చు చేయడం సముచితం కాదని తెలిపారు. ఈ నేపథ్యంలో కేక్ కటింగ్‌లు, శాలువాలు, బొకేలు, పూలమాలలు, స్వీట్లు తీసుకురావద్దని ఆయన పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులను కోరారు. తన జన్మదినాన్ని సామాజిక సేవకు అంకితం చేసి అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడమే నిజమైన వేడుకగా భావించాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 4 (సింగిడి): అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి



పిచ్చి చెట్టు అనుకుంటే

మీరు తిక్కలోళ్లే..

ఆర్థరైటిస్ నొప్పులను అంతం చేసే మొనగాడు మూలిక

ప్రకృతిలో ఎన్నో రకాల ఔషధ మొక్కలు దాగున్నాయి.. అవి సహజ ఔషధాలుగా పనిచేయడంతోపాటు ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి. కొన్ని వందల సంవత్సరాల నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. అయితే.. మనకు తెలిసిన ఆయుర్వేద మూలికలు చాలానే ఉన్నప్పటికీ, అద్భుతమైన ఔషధ గుణాలు ఉండి చాలామందికి తెలియని మూలికల్లో 'గంభారి' ఒకటి.

దీనిని సాధారణంగా గుమ్మడి టేకు లేదా 'చందహర చెట్టు' అని కూడా పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం (గ్మెలినా అర్బోరియా).. ఈ చెట్టు హిమాలయాలు, నీలగిరి కొండలతో పాటు భారతదేశంలోని తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాల్లో ఎక్కువగా పెరుగుతుంది. ఆయుర్వేదంలో ప్రసిద్ధి చెందిన 'దశమూల చూర్ణం'లో ఉపయోగించే ముఖ్యమైన మూలికల్లో ఇది ఒకటి.. ఇది ఆర్థరైటిస్ నొప్పులకు అద్భుతమైన ఆయుర్వేద మూలిక అని నిపుణులు చెబుతున్నారు.

ఆయుర్వేద నిపుణుల ఆధారంగా, గంభారి మొక్కవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, ఆర్థరైటిస్ నొప్పులను తగ్గించడంలో దీని పాత్ర, దీనిని ఎలా ఉపయోగించాలో వివరంగా తెలుసుకుందాం..

గుమ్మడి టేకుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

ఆర్థరైటిస్ (కీళ్ల నొప్పుల) నివారణ: గంభారీలో అనాల్జేసిక్ (నొప్పి నివారిణి), యాంటీ ఇన్ఫ్లమేటరీ (వాపులను తగ్గించే) గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వల్ల వచ్చే వాపులు, నొప్పులను సమర్థవంతంగా తగ్గిస్తాయి.

వాత దోష సమతుల్యత: ఆయుర్వేదం ప్రకారం శరీరంలో 'వాతం' అసమతుల్యత వల్ల కీళ్ల నొప్పులు వస్తాయి. గంభారి శరీరంలోని వాతాన్ని సమతుల్యం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

జీర్ణ సమస్యల నివారణ: ఈ మూలికలో ఉన్న లాక్సేటివ్ గుణాలు రకరకాల జీర్ణ సంబంధిత సమస్యలను నివారించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

గంభారీని ఎలా ఉపయోగించాలి?

గంభారీని ఆరోగ్య ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. శరీరానికి అంతర్గతంగా (నోటి ద్వారా తీసుకోవడం), బాహ్యంగా (పైపూతగా) కూడా ఉపయోగించవచ్చు:

ఆకుల వినియోగం: గంభారి (గుమ్మడి టేకు) ఆకులను కషాయంగా లేదా నేరుగా తీసుకోవడం, లేదా ఆకుల పేస్ట్‌ను నొప్పులు ఉన్నచోట పైపూతగా రాయడం వల్ల ఆర్థరైటిస్ నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది.

పొడి రూపంలో: ప్రస్తుతం మార్కెట్‌లో గంభారి చూర్ణం/పొడి లభిస్తోంది.

మోతాదు: 2 నుండి 3 గ్రాముల గంభారి



పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు 1 లేదా 2 సార్లు తీసుకోవచ్చు.

ఈ చూర్ణాన్ని తప్పనిసరిగా భోజనం చేసిన తర్వాతే తీసుకోవాలి.

జాగ్రత్తలు:

అధిక మోతాదు ప్రమాదకరం: గంభారీని పరిమితికి మించి ఎక్కువ మోతాదులో తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ (దుష్ప్రభావాలు) వచ్చే అవకాశం ఉంది.

వైద్యుని సలహా తప్పనిసరి: దీనిని వాడటం ప్రారంభించే ముందు ఒక అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యుడిని (ణశీఖ్షిశీతీ) సంప్రదించి, మీ శరీర తత్వానికి తగిన మోతాదును తెలుసుకోవడం శ్రేయస్కరం.

ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన ఆయుర్వేద మూలికల్లో గంభారి ఒకటి. సరైన మోతాదులో, నిపుణుల సలహాతో దీనిని ఉపయోగిస్తే కీళ్ల నొప్పుల నుండి సహజంగా ఉపశమనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



పీఎం కిసాన్ పథకంపై కేంద్రం బిగ్ అప్డేట్..

అప్పటివరకు కొనసాగింపు.. అకౌంట్లోకి ఎంతంటే..?



అకౌంట్లోకి దేశంలోని రైతులకు భారీ గుడ్ న్యూస్. పీఎం కిసాన్ పథకంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో రైతుల కోసం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులకు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకాన్ని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026-27 నుండి 2030-31 వరకు ఈ పథకం కొనసాగించాలని నిర్ణయించింది. ఈ పథకం కోసం మొత్తం రూ. 3.15 లక్షల కోట్లు కేటాయించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో పీఎం కిసాన్ పథకం 2031 వరకు యథావిధిగా కొనసాగనుంది.

2019లో ప్రారంభమైన పథకం

పీఎం కిసాన్ పథకాన్ని మోదీ ప్రభుత్వం ఫిబ్రవరి 2019లో ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ. 6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. మూడు విడతలుగా వీటిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్నారు. ఆధార్ ధృవీకరణ, డిజిటల్ ధృవీకరణ, పటిష్టమైన డీబీటీ (ఐదీ) వ్యవస్థ ద్వారా ఈ పథకంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అమలు చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పెట్టుబడులను పెంచుకోవడానికి, వారి జీవనోపాధిని బలోపేతం చేసుకోవడానికి ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ఈ పథకం కింద 23 విడతల ద్వారా రూ. 4.47 లక్షల కోట్లకు పైగా నిధులను రైతులకు కేంద్ర అందించింది. ఇటీవల 23వ విడత కింద రూ. 18,984 కోట్లకు పైగా విడుదల చేయగా. దీని ద్వారా 9.49 కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారు.



మహిళా రైతులే ఎక్కువమంది..

పీఎం కిసాన్ పథకం కింద మహిళా రైతులకు రూ. 1.06 లక్షల కోట్లకు పైగా అందాయి. పీఎం కిసాన్ కింద లబ్ధి పొందుతున్నవారిలో దాదాపు ప్రతి నలుగురిలో ఒకరు మహిళా రైతు ఉన్నారు. పీఎం కిసాన్ కింద అందించిన సాయాన్ని రైతులు విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల, వ్యవసాయ యంత్రాలు, ఇతర వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చు. 92 శాతం కంటే ఎక్కువ మంది లబ్ధిదారులు ప్రభుత్వం అందించే సొమ్మును వ్యవసాయ కార్యకలాపాలు, వ్యవసాయ పెట్టుబడి కోసం వినియోగించుకున్నట్లు తెలింది. సుమారు 85% మంది లబ్ధిదారులు తమ వ్యవసాయ ఆదాయం మెరుగుపడిందని, అనధికారిక రుణాలపై ఆధారపడటం తగ్గిందని ప్రభుత్వం చెబుతోంది. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాల్లో అతిపెద్ద పథకంగా ఇది నిలిచింది. కాగా పీఎం కిసాన్ 24వ విడత సొమ్ము అక్టోబర్‌లో విడుదలయ్యే అవకాశముంది.

స్టాక్ మార్కెట్ Stock Market

ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులకు

నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్ ఫ్రీ!

ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌తో జట్టుకట్టింది. తన ప్లస్ లాయల్టీ మెంబర్లకు నెట్‌ఫ్లిక్స్ మొబైల్‌ప్లాన్‌ను ఉచితంగా అందించనుంది. నెలవారీ షాపింగ్ ఆధారంగా ఈ రివార్డును ఇవ్వనుంది. ఆగస్టు 1 నుంచి కొత్త రివార్డు ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది. ఒక క్యాలెండర్ నెలలో నాలుగు సార్లు రూ. 299, లేదా అంతకంటే ఎక్కువ మొత్తం షాపింగ్ చేసిన వినియోగదారులకు ఈ మొబైల్ ప్లాన్ ఉచితంగా లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో ఆర్డర్లకు ఇది వర్తిస్తుంది. నాలుగో ఆర్డర్ పూర్తయిన నాటి నుంచి 30 రోజుల పాటు మొబైల్ ప్లాన్ చెల్లుబాటు అవుతుంది.



వన్‌ప్లస్ నుంచి ఎంట్రీ లెవల్ స్మార్ట్‌ఫోన్.. ఫీచర్లు ఇవే

ఆ తదుపరి నెల కూడా నిర్ణీత ఆర్డర్ల విలువ దాటగానే నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయొచ్చు. ప్రతి నెలా 4 ఆర్డర్లు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రయోజనాన్ని ఉచితంగా కొనసాగించొచ్చు. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు కానివారూ ఈ ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందుకోసం 12 నెలల వ్యవధిలో 15 ఆర్డర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే ప్లస్ మెంబర్‌షిప్‌కి అర్హత సాధిస్తారు. అయితే, మొబైల్ ప్లాన్‌లో ఒక మొబైల్/టాబ్లెట్‌లో ఏదో ఒకదాంట్లో మాత్రమే చూసేందుకు వీలవుతుంది. టీవీ లేదా ఇతర ప్లాన్‌లకు అప్‌గ్రేడ్ చేయడానికి కుదరదు. నెలలో4 ఆర్డర్లు పూర్తయ్యాక ఫ్లిప్‌కార్ట్ యాప్‌లో My Accounts> Plus Page> Netflix Pageకి వెళ్లాలి. అక్కడ Claim Now పై క్లిక్ చేసి, మీ ఫోన్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడీ ద్వారా లాగిన్ అయ్యి ఆఫర్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

మా ఏఐ మోడల్.. 3 కంపెనీలను హ్యాక్ చేసింది: ఆంథ్రోపిక్

క్లాడ్ చాట్‌బాట్ సృష్టికర్త, ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సంస్థ ఆంథ్రోపిక్ సంచలన విషయాన్ని బయటపెట్టింది. టెస్టింగ్ దశలో ఉన్న తమ ఏఐ మోడళ్లు పొరపాటున మూడు ఇతర కంపెనీల నెట్‌వర్క్‌లలోకి ప్రవేశించి హ్యాక్ చేశాయని ప్రకటించింది. తమ ఏఐ వ్యవస్థ ఇంకో ఏఐ కంపెనీ మోడల్‌ను హ్యాక్ చేసిందని చాట్‌జీపీటీ రూపకర్త ఓపెన్‌ఏఐ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో.. తాము కూడా అప్రమత్తమై సైబర్ సెక్యూరిటీ సమీక్ష చేపట్టినట్లు తెలిపింది. రికార్డులు పరిశీలిస్తుండగా.. ఈ ఏడాది ప్రారంభంలో హ్యాకింగ్ జరిగినట్లు గుర్తించామంది.



హ్యాంకింగ్ వల్ల ప్రభావితమైన సంస్థలను తాము ఇప్పటికే సంప్రదించామని ఆంథ్రోపిక్ వెల్లడించింది. అయితే వాటి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఆయా సంస్థలు బలహీనమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వల్ల వాటి మౌలిక సదుపాయాలను క్లాడ్ దెబ్బతీసిందని పేర్కొంది. ఇది దురుద్దేశంతో చేసిన పని కాదని.. ఒక మోడల్ సామర్థ్యం ఏమిటో తెలియాలంటే దానిని విడుదల చేయడానికి ముందు భద్రతా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. ఆ సమయంలో అనుకోకుండా ఈ సైబర్ భద్రత ఘటన చోటుచేసుకున్నట్లు వివరించింది. దీంతో అత్యాధునిక ఏఐ మోడళ్లతో సైబర్ భద్రతకు సవాళ్లు ఏర్పడవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

జూలూరి రమేష్ బాబుకు జిల్లా మంత్రివర్గ సభ్యులు ఘన స్వాగతం

రెండో జిల్లా మంత్రివర్గ సమావేశంలో అంతర్జాతీయ కార్యదర్శి జూలూరి రమేష్



కల్వకుర్తి, (సింగిడి): హైదరాబాద్ వి-215ఏ రెండో జిల్లా మంత్రివర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ కార్యదర్శి జూలూరి రమేష్ బాబుకు జిల్లా మంత్రివర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు.సమావేశ వేదిక వద్దకు జూలూరి రమేష్ బాబు చేరుకున్న సందర్భంగా జిల్లా మంత్రివర్గ సభ్యులు గులాబీ పూల వర్షం కురిపిస్తూ ఆయనను సాదరంగా వేదికపైకి ఆహ్వానించారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వి-215ఏ రెండో జిల్లా మంత్రివర్గ సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు సభ్యులు సమావేశమయ్యారు. అంతర్జాతీయ కార్యదర్శి జూలూరి రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరు కావడంతో సమావేశంలో ప్రత్యేక సందడి నెలకొంది.జిల్లా మంత్రివర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జూలూరి రమేష్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సమక్షంలో సమావేశ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

మల్లమ్మకుంట భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం అందేలా కృషి

సంపత్ కుమార్ విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన

గద్వాల ప్రతినిధి (సింగిడి):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద నిర్మించనున్న మల్లమ్మ కుంట రిజర్వాయర్ భూ నిర్వాసిత రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రైతుల తరపున నష్టపరిహారం పెంచాలని విజ్ఞప్తి చేశారు.మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో, భూములు కోల్పోతున్నరైతులకు ప్రభుత్వం గతంలో నిర్ణయించిన ఎకరాకు రూ. 16. 50 లక్షల పరిహారాన్ని మరింత పెంచాలని సంపత్ కుమార్ కోరారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంపత్ కుమార్ చేసిన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి . భూములు కోల్పోయే రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణం ద్వారా అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో ఎంపీ మల్లు రవి, సంపత్ కుమార్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించినట్లు వెల్లడించారు.

ముగిసిన రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు



నిజామాబాద్ ప్రతినిధి,(సింగిడి): నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటి ఎన్నికలు ముగిసాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని హరి చరణ్ మార్వాడి స్కూల్ లో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. చాలా మంది ఆలస్యంగా వచ్చిన నిర్ణిత సమయానికి ముందు పోలింగ్ కేంద్రానికి రావడంతో వారికి ఓటు హక్కును వినియోగించుకొని నే హక్కులు కల్పించారు. 9823 మంది సభ్యులు ఉన్న నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటిలో కేవలం 1552 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నికకు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన ఓటు వేసేందుకు మాత్రం సభ్యులు ఆసక్తి చూపలేదు. హోరా హోరిగా జరిగిన ఎన్నికల్లో రెండు ప్యానల్ నుంచి 29 మంది బరిలో ఉండగా జోరుగా ప్రచారం జరిగిన ఓటర్లను పోలింగ్ కేంద్రానికి రప్పించడంలో పోటి దారులు విఫలమ య్యారు. కొత్తగా నమోదు చేసుకున్న వారు కూడా ఎన్ని కల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపలేదు అని తెలిసింది. రాష్ట్రంలో 19 జిల్లాలలో కార్యవర్గాలు ఎకగ్రీవం కాగా కేవలం 8 జిల్లాలో మాత్రమే బ్యాలేట్ పద్ధతిన కార్యవర్గం ఎన్నుకుంటున్నారు. అందులో నిజామాబాద్ జిల్లా ఉండటంతో ఆసక్తికరంగా మారింది. ఎప్పుడు రెడ్ క్రాస్ సొసైటీ అంటే కేవ లం పదవులు పంచుకుని ఏకగ్రీవాలు చేయడం అనే సాంప్రదాయానికి జెన్ జియువత దెబ్బకొట్టింది. యూనానిమస్ కు ససేమీరా అని బరిలో నిలిచారు. ఉదయం నుంచి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింద ని ఎన్నికల అధికారి, డి సి ఓ శ్రీనివాస్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం కౌంటింగ్ ప్రారంభించామని రాత్రి వరకు ఫలితాలు ప్రకటిస్తామని అన్నారు.

చందూర్ ఎత్తిపోతల పథకంతో రైతులకు సాగునీరు

పూజలు చేసిన సర్పంచ్ రమావత్ లాల్ సింగ్, రైతులు

నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):చందూర్ మండలంలోని కారేగాం తండా పరిధిలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన చందూర్ ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందుబాటులోకి రావ డంతో రైతన్నల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయి. చందూర్ ఎత్తిపోతల పథకం ద్వారా మండల పరిధిలో దాదాపు 3120 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని చేపట్టారు. ముఖ్యంగా వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్న మెట్ట ప్రాంత రైతులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. పథకంలో భాగంగా కారేగాం తండా పరిధిలోని 1200 ఎకరాల లక్ష్య విస్తీర్ణంలో ప్రస్తుతం సుమారు 300 ఎకరాల మెట్ట భూములకు సాగునీరు అందుతోంది. దీంతో ఎండిపోతున్న పంటలకు నీరు అందడంతో రైతులకు ఎంతో ఊరట లభించింది. ఎన్నో సంవత్సరా లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్నరైతులకు తమ



పంటలను కాపాడుకునే అవకాశం ఏర్పడింది. మెట్ట ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడంపైరైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సాగు అవసరాలను గుర్తించి చర్యలు తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి రైతన్నల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కారేగాం తండా సర్పంచ్ దా. రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎదురుచూ స్తున్న మా మెట్ట భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందడం ఎంతో సంతోషంగా ఉంది. మా పంటలకు నీరు అందించి రైతుల సాగుకు భరోసా కల్పించిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి రైతన్నల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. చందూర్ ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మరింత విస్తీర్ణంలో సాగు పెరిగి,మెట్ట ప్రాంత రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు అందడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బూత్ అధ్యక్షులు వసంత్ రావు, మెట్ట ప్రాంత రైతులు సర్దార్,రమేష్,ప్రతాప్, నారాయణ, రాములు, సంతోష్, విట్టల్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాలకు పండ్లు, దాణా అందజేత



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాలలో ఆవులకు పండ్లు, దాణా పంపిణీ చేశారు. ఆదివారంధాస్‌నగర్‌లోనీ లక్ష్మీ నరసింహస్వామి గోశాలలో 30 తట్టలు, 30 డజన్ల అరటి పండ్లు, 50 కిలోల దాణా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా గోశాలలో ఆవులకు పండ్లు, దాణా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రంలో ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్, నరోత్తం రెడ్డి, రామ్మోహన్, మధు, పవన్, రాజు, చిట్టిమిల్ల రాజేశ్వర్, రంజిత్ ఫ్యామిలీ, శ్రీకర్,విజయ్ వర్ధన్ తదతరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ సొసైటీలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చైర్మన్, పాలకవర్గ సభ్యులు, అధికారులు



ఆర్మూర్, (సింగిడి): బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల సహకార పర పతి సంఘం కార్యాలయం ఆవరణలో గురువారం రోజున మోర్తాడ్ సొసైటీ చైర్మన్ బద్దం కల్లెడ అశోక్ రెడ్డి, మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో,హరీష్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, సొసైటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్, సొసైటీ డైరెక్టర్ కిషన్, పలువురు సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి కాశీరాం లు మోర్తాడ్ సొసైటీ కార్యాలయం ఆవరణలో గురువారం రోజున పూజా కార్యక్రమాలు నిర్వహించి వరికి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.సొసైటీ పాలకవర్గ సభ్యులు మాట్లా డుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లకు తీసుకొచ్చి విక్రయించి లబ్ధి పొందాలన్నారు. దళారులకు రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలుకై అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిబ్బందితదితరులు, పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి 'మేము సైతం' సాయం



బోధన్ ప్రతినిధి, (సింగిడి): పేద విద్యార్థిని ఉన్నత చదువుల కోసం మేము సైతం స్వచ్ఛంద సంస్థ తమ వంతు చేయూత నందిం చారు.ఆదిలాబాద్ జిల్లా,ఇంద్రవెల్లి మండలం అంజి గ్రామా నికి చెందిన వత్సల పీజీ కోర్సు పూర్తి చేయాలనుకున్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో ఫీజు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని మేము సైతం స్వచ్ఛంద సంస్థ కు తెలిపారు. వెంటనే స్పందించిన మేము సైతం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ నవీన్ కుమార్ రూ7వేల ఆర్థిక సహాయా న్ని విద్యార్థినికి అందించారు. డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాకూడదని బాగా చదువుతున్న పేద విద్యార్థులకు మా సంస్థ అండగా ఉంటుందని తెలిపారు.

చౌక ధరల దుకాణాల డీలర్ల జిల్లా అధ్యక్షుడిగా

గడ్డం మద్దిలేటి ఎన్నిక

లి10 మండలాల డీలర్ల ఏకాభప్రాయంతో నూతన కార్యవర్గం ఎంపిక



గద్వాల ప్రతినిధి (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లాలోని చౌక ధరల దుకాణాల డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గడ్డం మద్దిలేటి బీరెల్లి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన జిల్లా డీలర్ల సమావేశంలో 10 మండలాలకు చెందిన డీలర్లు ఏకాభిప్రాయంతో ఆయనను జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.జిల్లాలోని మొత్తం 337 మంది రేషన్ డీలర్ల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగామద్దిలేటి తెలిపారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తూ డీలర్లకు తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేశారు.జిల్లా డీలర్ల సంఘానికి అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీలర్ల హక్కుల పరిరక్షణకు సంఘం ఐక్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని మంత్రి పొంగులేటికి వినతి

త్వరలో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

లక్ష్మీదేవిపల్లి,(సింగిడి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జర్నలిస్టులు వినతి పత్రం అందచేశారు. ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన పొంగులేటిని లక్ష్మీదేవి పల్లి మండలంలోని రేగళ్లలో జరిగిన సమావేశంలో జర్నలిస్టులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపిన జర్నలిస్టులు సొంత ఇళ్లు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నామని చెప్పారు.



ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు ఇళ్లజిస్థలాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. గతంలో జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇళ్లస్థలాల నిమిత్తం రామవరం వంతెన సమీపంలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, కొన్ని అనివార్య కారణాలతో స్థలాల కేటాయింపు మధ్యలోనే నిలిచిపోయిందని అన్నారు. త్వరితగతిన అర్హులైన జర్నలిస్టులం దరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరిస్తా.జర్నలిస్టులో ఇళ్లస్థలాల సమస్య నా దృష్టిలో ఉందని ఈ సమస్యను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగు లేటిని కలిసిన వారిలో ఇళ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు జర్నలిస్టులు కల్లోజి శ్రీనివాస్, వీరు నాయక్, నాగచంద్ర. వట్టికొండ రవి, తారక్, పాపారావు. రాజేష్. జర్నలిస్టులు. నరసింహారావు. అశోక్. పురుషోత్తం. ఈశ్వర్. శ్యామ్. లింగయ్య. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక చేయూత



కల్వకుర్తి (సింగిడి): అకాల మరణంతో కుటుంబాన్ని కోల్పో యిన బాధిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ ఆర్థిక చేయూత అందించారు.కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని తిలక్ నగర్ 3వ వార్డుకు చెందిన వారణాసి రామకృష్ణ అకాల మరణం చెందారు. ఈ విషాద విషయం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసు కున్న ఉప్పల వెంకటేష్, మృతుడి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కష్టకాలం లో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనం తరం మృతుడి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అందించిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ అధ్యక్షులు బావండ్ల మధు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, 3వ వార్డు కౌన్సిలర్ రాము నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు

కోదాడ క్రీడాకారిణి ఎంపిక

అండర్-17 బాలికల క్రికెట్ జట్టులో చోటు అద్భుత బౌలింగ్‌తో సెలెక్టర్లను ఆకట్టుకున్న వర్షిని



కోదాడ, (సింగిడి):స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 13 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల క్రికెట్ టోర్నమెంట్‌కు ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టులో కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారిణి సోంపంగు వర్షిని ఎంపికైంది. ఆదివారం మిర్యాలగూడ క్లియో గ్రౌండ్‌లో జరిగిన సెలక్షన్స్‌లో సూర్యాపేట జిల్లా తరఫున పాల్గొన్న ఆమె అద్భుత బౌలింగ్‌తో సెలెక్టర్లను ఆకట్టుకుంది. వర్షిని ఎంపికపై అకాడమీ కోచ్ షేక్ అబూబకర్ సిద్దిఖీ, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన

ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి...



ఆర్మూర్ , (సింగిడి): బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదివారం రోజున సందర్శించి పరామర్శించారు. ఏరుగట్ల మండల కేంద్రం బద్దం సంజీవరెడ్డి ఇటీవలే మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇబ్రహీంపట్నం పెద్ద ముత్తన్న కాలుకు హైదరాబాద్ లో చికిత్స చేయించుకుని తిరిగి ఇంటికి రావడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ నోళ్ళ శివకుమార్, గుమ్మిరాల్ సంజీవ్ యాదవ్, జింక అనిల్ యాదవ్, రెండ్ల రాజారెడ్డి, గడ్డం జీవన్, బద్దం లింగారెడ్డి, పన్నాల నరసారెడ్డి, బద్దం మారుతి, మూసుకు నర్సింగ్, కూరాకుల బోర్రన్న, దండేఓ దండేవోయిన సాయన్న, దండేవోయిన సాయి, బద్దం ముత్యం, ఎస్.కె.రషీద్, సలీం, బద్దం జిత్తు, ఎస్.కె. గపూర్, రాజారాం సహదేవ్, పాకాల ప్రసాద్ గౌడ్, దొబ్బాల చిన్నకిషన్, బోడ గణేష్, ఇబ్రహీంపట్నం చిన్న ముత్తన్న, గుమ్మిర్యాల అనిల్ యాదవ్, ఎలిసా,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

కోడేరులో వీధి లైట్ల ఏర్పాటు

ప్రజల భద్రతకు మరో ముందడుగు

కోడేరు (సింగిడి): కోడేరు గ్రామ ప్రజలకు మెరుగైన వెలుతురు, రాత్రివేళల్లో భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కోడేరు గ్రామ సర్పంచ్ శ్రీ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి వీధి లైట్ల ఏర్పాటు చేస్తున్నారు గత ఆదివారం వీధి లైట్ల ఏర్పాటు చేసిన అనంతరం, ఈ ఆదివారం కూడా రెండో విడతగా గ్రామంలోని అవసరమైన ప్రాంతాల్లో వీధి లైట్లను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా రాత్రి వేళల్లో తిరుగుతారని ఆయన అన్నారు వీధి లైట్లు కేవలం వెలుతురు కోసం మాత్రమే కాకుండా, రాత్రివేళల్లో ప్రజలు రాకపోకలకు సౌకర్యం, మహిళలు, వృద్ధులు, పిల్లలకు భద్రత, గ్రామ పరిశుభ్రత , ప్రమాదాల నివారణకు కూడా ఎంతో ఉపయోగపడతాయి. ప్రజల సమస్యలను గుర్తించి, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ శ్రీ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి కి గ్రామ ప్రజలు అభినందనలు. తెలిపారు గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారం ఉంటే ఇంకా ఎంతైనా అభివృద్ధికి ముందడుగు వేస్తానని సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు .

కమ్మర్ పల్లి మండలంలో బాధిత కుటుంబాలను

పరామర్శించిన ముత్యాల సునీల్ అన్న



ఆర్మూర్, (సింగిడి): బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం రోజున బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ అన్న సందర్శించి పరామర్శించారు. కమ్మర్పల్లి మండలంలోని బస్సురాబాద్ గ్రామానికి చెందిన మహిళా సమైక్య వి. వో.ఏ. కృష్ణవేణి భర్త శ్రీనివాస్ ఇటీవల దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మృతి చెందడం వల్ల వారి కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన కట్ట యమున అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట కమ్మర్పల్లి మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి,(సింగిడి): ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకున్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.
హైదరాబాద్‌లోని తన నివాసంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను వివిధ మండలాల ముఖ్య నాయకుల ద్వారా అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నాగోల్‌లో మాడ్గుల మండలం అవుర్‌పల్లి గ్రామానికి చెందిన రవి కుమార్ గౌడ్ ఏర్పాటు చేసిన వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంచర్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. తదుపరి ధ్యాప సుగుణమ్మ 12వ రోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన ఓబీసీ సమావేశానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండలం నుంచి తరలివెళ్లే బస్సులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఓబీసీల సంక్షేమం, హక్కులు, సామాజిక అభివృద్ధి అంశాలపై నిర్వహిస్తున్న సమావేశానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.తదుపరి తల కొండపల్లి చౌరస్తాలో తలకొండపల్లి మండలానికి చెందిన ఓబీసీ నాయకులు, కార్యకర్తల ర్యాలీని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉపసర్పంచ్ అజీజ్,మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం వెల్జాల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వెల్జాల గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన గృహాలను ప్రారంభించి లబ్ధిదారులను అభినందించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఒకే రోజు వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సంక్షేమ, సామాజిక, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

##

సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాత మహీపతి సూర్యారావు

నేడు పీఠాపురం సంస్థానాధీశుల జయంతి



రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు పిఠాపురం సంస్థాన చివరి పాలకులు. సాహిత్య చక్రవర్తి, కళా ప్రపూర్ణ, సాహిత్య పోషకులు, డాక్టర్ రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దర్ 1907-1948 పిఠాపురం సంస్థానాధీశులుగా ప్రసిద్ధులు. ఆయన 1885, అక్టోబర్, 5 న మంగాయమ్మ, రావు వేంకట మహీపతి గంగాధర రామారావు దంపతులకు జన్మించారు. ఐదు సంవత్సరాల వయసు వచ్చే సమయానికి తండ్రి మరణించగా, గంగాధర రామారావు దత్తపుత్రుడు వారసుడు కాడని, రాజ్యాధికారం తనదే అని కోర్టుకు ఎక్కాడు. ఈ వ్యాజ్యం ఎక్కువ రోజులు నడిచి చివరకు విజయలక్ష్మి ఆయననే వరించింది. ఈ వ్యాజ్యం కోర్టులో ఉన్నంతకాలం, అంతరం ఆయన మైనారిటీ తీరేవరకు ఈ సంస్థానం కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అధీనంలో ఉంది. ఈ సమయంలో ఆయన మద్రాసు లోని న్యూయింగ్టన్ కళాశాలలో ఉండి విద్యాభ్యాసం చేశారు. ఈ సమయంలోనే సంస్కృతం, తెలుగు, కన్నడం, తమిళం, ఆంగ్ల భాషలను నేర్చుకుని ఈ ఐదు భాషలలో ఉత్తమ గ్రంథాలను పఠించారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కవిత్వం చెప్పగలిగే నేర్పును సంపాదించారు. తర్వాత నూజీవీడు సంస్థానాధిపతియైన రాజా వెంకటరంగయ్యప్పారావు ప్రథమ పుత్రిక అయిన ఆండాళమ్మను 1906, ఏప్రిల్ 2 న వివాహం చేసుకున్నారు. వంశాచా రమును బట్టి ఆండాళమ్మ అత్తింటికి వచ్చిన వెంటనే చిన్నమాంబా దేవిగా తన పేరును మార్చుకున్నారు. తర్వాత 1907, ఫిబ్రవరి 19 న పిఠాపురం సంస్థానపు సింహాసనాన్ని అధిష్ఠించారు. 1948లో సంస్థానాలు, జమీందారీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఇతడు పిఠాపురం మహారాజుగా వెలుగొందారు. ఆయనకు చిన్నమాంబాదేవి ద్వారా మొదట 1910లో గంగాధర రామారావు అనే పుత్రుడు జన్మించారు. తర్వాత వారికి సూర్యారావు అనే కుమారుడు, మంగయమ్మ, భావయమ్మ, సీతాదేవి, కమలాదేవి అనే కుమార్తెలు కలిగారు. అయన కుమార్తె సీతాదేవి బరోడా సంస్థానపు మహారాణి అయ్యింది. రాజా సూర్యారావు గారు 79 సంవత్సరాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించారు.

ఆయన తన తండ్రిచేత స్థాపించ బడిన పిఠాపురం హైస్కూలు, కాకినాడ కాలేజీలను అమితమైన ధనం వెచ్చించి అభివృద్ధి చేసి దక్షిణ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలు మరొకటి లేదని పించారు. కాకినాడ కాలేజీని ఫస్ట్ గ్రేడ్‌గా ఉద్ధరించి ఎన్నో భవనాలను కట్టించారు. ఆ కాలేజీలో చదివే స్త్రీలకు, పేద విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పారు. అంతే కాకుండా పట్టభద్రులై విదేశాలకు వెళ్లి, ఉన్నతవిద్య పొందగోరే వారికి సంపూర్ణ ధనసహాయం చేశారు. పిఠాపురం హైస్కూలులో హరిజన విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నెలకొల్పి దానికయ్యే వ్యయాన్ని అంతా తానే భరించారు. వారికి ప్రైవేటు టీచర్లను కూడా ఏర్పరిచి అనేకమందిని వృద్ధిలోనికి తీసుకు వచ్చారు. రాజమండ్రి లోని వీరేశలింగోన్నత పాఠశాల ఆయన పోషణతోనే నడిచింది. రఘుపతి వేంకటరత్నం నాయుడు ప్రేరణతో కాకినాడలో బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరాన్ని, అనాథ శరణాల యాన్ని ఏర్పాటు చేశారు. రాణీ చిన్నమాంబాదేవి కోరికపై కాకినాడ లేడీస్ క్లబ్‌కు 40 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు. రాణీ ఆధ్వర్యంలో పిఠాపురంలో భోషా స్కూలును నడిపారు. 1920 ప్రాంతములో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు పిఠాపురం సందర్శించి నప్పుడు ఇతడు సుమారు లక్షరూపాయలు పారితోషికంగా ఇచ్చారు. ప్రాచ్య, పాశ్చాత్య విద్యలను సమదృష్టితో గౌరవించి వాటి అభివృద్ధికై ఎంతో ధనాన్ని వెచ్చించారు. ఆయన ఔదార్యము తోనే తెలుగు దేశము లోని ఆనాటి ప్రతి సాహిత్యసంస్థ అభివృద్ధిని చెందింది. ఆంధ్ర భాషాభివర్ధినీ సమాజము, విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలకు విశేషమైన ధన సహాయం చేశారు. జయంతి రామయ్య స్థాపించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తును ప్రోత్సహించి సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణానికి కారకులు అయినారు. ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిషత్తు ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి ముద్రించారు. ఆయన సాహిత్య ప్రపంచానికి చేసిన సేవ అంతా ఒక ఎత్తు, సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి, ప్రచురణకు పాటు పడటం ఒక ఎత్తు. 1911, మే 12 న జరిగిన ఆంధ్రసాహిత్య పరిషత్తు సభలో జయంతి రామయ్య పంతులు నిఘంటు నిర్మాణానికి చేసిన ప్రతిపాదన విని, ఆ నిఘంటు నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం భరించడానికి సంసిద్ధు లైనారు. ఆ ప్రకటనకు సభలోని వారంతా ఆనందపడ్డారు. జయంతి రామయ్య ఆధ్వర్యంలో ప్రారంభ మైన నిఘంటువుకు "శ్రీ సూర్య రాయాంధ్ర నిఘంటువు" అని నామకరణం చేశారు. ఈ నిఘంటు నిర్మాణానికి కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి, తంజనగరము తేవప్పెరు మాళ్ళయ్య, పురాణపండ మల్లయ్య శాస్త్రి, పేరి పాపయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణ శాస్త్రి, పిశుపాటి చిదంబర శాస్త్రి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, దర్భా సర్వేశ్వర శాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి, ప్రయాగ వేంకట రామ శాస్త్రి, అమలాపురపు విశ్వేశ్వర శాస్త్రి, బులుసు వేంకటేశ్వర్లు, చిలుకూరి వీరభద్ర శాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్య నారాయణ శాస్త్రి, చెఱుకుపల్లి అప్పారాయ శాస్త్రి, ఇంద్రగంటి సూర్యనారాయణ శాస్త్రి, చిలుకూరి విశ్వనాథ శాస్త్రి, ఆకుండి వేంకట శాస్త్రి, ఓలేటి సూర్యనారాయణ శాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, పన్నాల వేంకటాద్రిభట్ట శర్మ, దివాకర్ల వేంకటావధాని మొదలైన పండితులు పాటుపడ్డారు.

పిఠాపుర సంస్థాన చరిత్రలో రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు కాలం స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు. అయన సంస్థానంలో ఆస్థాన పండితులుగా శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి (తర్కశాస్త్రం), తాతా సుబ్బరాయ శాస్త్రి (వ్యాకరణం), చిలుకూరి నారాయణ శాస్త్రి, వేదుల సూర్య నారాయణ శాస్త్రి, గుదిమెళ్ల వేంకట రంగాచార్యులు (విశిష్టాద్వైతము), వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి (వేదం), దెందుకూరి నరసింహ శాస్త్రి (వేదాంతం), తుమురాడ సంగమేశ్వర శాస్త్రి (సంగీతం) మొదలైన దిగ్దంతులు ఉండేవారు. ఈ పండితుల సహకారంతో ప్రతియేటా పీఠికాపుర సంస్థాన విద్వత్పరీక్షల పేరుతో విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో శాస్త్ర పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన వారిని కానుకలతో సత్కరించేవారు. ప్రబంధ రచనలో కూడా పోటీలు నిర్వహించేవారు. ఆనాటి సుప్రసిద్ధ పండితులు ఎందరో ఈ పరీక్షలలో బహూకృతులైనవారే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, వేంకట రామకృష్ణ కవులు అయన ఆస్థాన కవులుగా ఉన్నారు. వీరు కాక చిలకమర్తి లక్ష్మీనరసింహం, కందుకూరి వీరేశలింగం, టేకుమళ్ళ అచ్యుతరావు, దేవగుప్తాపు భరద్వాజము, పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి, శొంఠి భద్రాద్రి రామ శాస్త్రి, వేంకట పార్వతీశ కవులు, దాసరి లక్ష్మణకవి, వేదుల రామచంద్రకీర్తి, శ్రీరాం వీరబ్రహ్మకవి, మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి, కూచి నరసింహము, నడకుదుటి వీరరాజు మొదలైన ఎందరో కవులు ఆయన చేత సన్మాన సత్కారాలను అందు కున్నారు. 1929, జనవరి 29 న మద్రాసు గవర్నరు వెల్లింగ్‌టన్ ప్రభువు ఆయనకు "మహారాజా", అనే బిరుదును ఇచ్చి గౌరవించారు. 1938, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు గౌరవ డి.లిట్. పట్టాను ప్రదానం చేశారు. 1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

అభిమానుల మధ్య జక్కంపూడి కిషోర్ జన్మదిన వేడుకలు



తల్లాడ, (సింగిడి):తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామపంచాయతీలో జక్కంపూడి కిష్ణమూర్తి తనయుడు జక్కంపూడి కిషోర్ జన్మదిన వేడుకలు అభిమానులు, గ్రామ ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కేక్ కట్ చేసి కిషోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అభిమానులు, గ్రామ ప్రజల సందడి మధ్య జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాలతో జరిగాయి. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు తోట రామారావు, దీవెల వెంకటేశ్వర రావు,ఉపసర్పంచ్ రుద్రాక్ష రామకృష్ణ చారి,బిల్లుపాడు సర్పంచ్,నాయకులు రేగళ్ల రామారావు, షేక్ నాగులు మీరా, రామ అప్పారావు,గ్రామ పెద్దలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారులు హాజరుకాకుంటే కఠిన చర్యలు తప్పవు

ఎంపీడీవో సోంలాల్ హెచ్చరిక



కామేపల్లి (సింగిడి): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు (సోమవారం) ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే 'సీఎం ప్రజావాణి' కార్యక్రమానికి మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ధరావత్ సోంలాల్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికై చేపడుతున్న ఈ కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, హాజరుకాని అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల వినతులను స్వీకరించి, వెంటనే పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు సకాలంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

మత్స్య సొసైటీ నుంచి ముగ్గురు శాశ్వతంగా తొలిగింపు

314 మంది సభ్యులను తొలిగించే కుట్రకు ఆజ్యంపోస్తున్నారు. సంఘం పై తప్పుడు ఆరోపణలపై న్యాయపోరాటం చేస్తా

చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక అధ్యక్షుడు మహ్మోద్ ఖాసిం.



నేలకొండపల్లి (సింగిడి):చెరువుమాధారం మత్స్య సొసైటీ సంఘం వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులను సంఘం నుంచి శాశ్వతంగా, తొలిగిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు మహ్మద్ భాసిం పేర్కొన్నారు. ఆదివారం సంఘం డైరెక్టర్లతో కలిసి విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఇటీవల సంఘం పై, తన వ్యక్తిగతంగా ఆసత్య ఆరోపణలు చేసి తన ప్రతిష్ట ను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోట్యా నాయక్ తన వ్యక్తిగత స్వాలభం కోసం తప్పుడు,ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం కంటే ఎక్కువ గా 314 మంది సభ్యులు ఉన్నారని వారిని తొలిగించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయటం సబబు కాదన్నారు. సోసైటీ ని నమ్ముకుని జీవించే వారి పొట్ట కొట్టటం ఎంత వరకు సబబు అన్నారు.. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు,నిర్వహించారని.ఎన్నికలలో తమ పాలకవర్గం ఎన్నికైనట్లు తెలిపారు.పాలకవర్గం ను రద్దు చేయాలని కోరటం అవగాహాన రాహిత్యం అన్నారు.చేపల వేట విషయంలో పాలకవర్గం ఎక్కడా కూడ అవకతవకలకు పాల్పడలేదన్నారు. సభ్యుల నుంచి రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు వసూలు చేశారని ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కొత్త సభ్యుల చేర్చుకున్నది తాను అధ్యక్షుడుగా ఉన్న సమయం కాదన్నారు. నా కుటుంబం పై వ్యక్తిగత ఆరోపణలు చేయటంను తీవ్రంగా ఖండిస్తూ వారి పై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. సోసైటీ కి విరుద్ధంగా వ్యవహరిస్తూ.తీవ్ర నష్టం చేస్తున్న పాల్తీయా కోట్యా, తేజావత్ శ్రీను, యదవల్లి సైదులు లను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగించాలని సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా వీరి పై న్యాయ పోరాటం చేస్తామన్నారు. 314 మంది మత్స్యకారుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ విలేకర్ల సమావేశంలో సోసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్స్ బోయిన బలరాం, బీ.శేషయ్య, యం.కోటేశ్వరరావు, కె.తిరపయ్య లు ఉన్నారు.

వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవడమే నిజమైన దేశ భద్రత: విశ్వ జంపాల

కార్పొరేట్ విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కండి: కామ్రేడ్ అశోక్ పిలుపు!



ఇల్లందు (సింగిడి)::వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని కాపాడుకుంటేనే దేశభద్రత కాపాడుకున్నట్లేనని సంఘం నాయకులు అశోక్, జంపాల విశ్వ అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడేది సైనికులైతే, ఆకలి నుంచి దేశాన్ని రక్షించేరైతన్నులు ఈ దేశానికి ఆహార సైనికులని పేర్కొన్నారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన "జై జవాన్ - జై కిసాన్" నినాదం కేవలం మాటల కూర్పు కాదని, దేశ మనుగడకు అవసరమైన రెండు మూలస్తం భాల కలయిక అని అన్నారు. ఆకాశహర్మ్యాలు పెరుగుతున్నా, సాఫ్ట్‌వేర్ రంగం విస్తరిస్తున్నా మనం తినేది అన్నమే గానీ సాఫ్ట్‌వేర్ కాదని, అలాం టిది పచ్చని పొలాల్లో చెమట చిందించే రైతుకు పాలకులు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, ట్రాక్టర్ డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, సబ్సిడీలు మాత్రం తగ్గుతున్నాయని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి



కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని, పీఎం కిసాన్ సాయం రూ. 6,000 కూడా ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెంచలేదని విమర్శించారు. 'రైతు బంధు', 'రైతు భరోసా' వంటి ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలపై చూపే శ్రద్ధను ప్రాజెక్టులు, మార్కెటింగ్ సౌక ర్యాలు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుపై చూపడం లేదని అన్నారు. సరిహద్దు కాపలా కాసే సైనికుడికి ఇచ్చినట్లే ఆహార సైనికుడైన రైతుకు కూడా సమా జం గౌరవం ఇవ్వాలని, ఒక రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటే అది యావత్ సమాజానికే సిగ్గుచేటని, దాన్ని రాజ్యం చేసే హత్యగానే పరిగణించాలని స్పష్టం చేశారు. అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారత్-అమెరికా వర్తక ఒప్పందాలు, కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కం పెనీలకు తాకట్టు పెడుతోందని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సాగు ఖర్చుపై 50 శాతం లాభం కలిపి మద్దతు ధర ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు లాభం చేకూర్చేలా 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని నిరసించారు. రాబోయే కాలంలో ఫాసిస్టు, ప్రజావ్య తిరేక విధానాలపై రైతులు, కార్మికులు, విప్లవ ప్రజాస్వామ్య శక్తులు ఐక్యమై సుదీర్ఘపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఇది ఇలా ఉండగా ఈ సమావేశంలో ప్రధాన డిమాండ్లను ఆమోదించారు ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు పండక రైతాంగం దారుణంగా నష్టపోయారని, కాబట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తక్షణమే కరువు రాష్ట్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి, ఉపాధి కోల్పోయిన కూలీ కుటుం బానికి రూ. 50,000 నష్టపరిహారం చెల్లించాలి. సీతారామ ప్రాజెక్టు పనులను పునరుద్ధరించి ఉమ్మడి ఖమ్మం, వరంగల్ (గోదావరి) జిల్లాలతో పాటు ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు త్రాగు, సాగునీరు అందించాలి. అడవులు, ఆటవీ ఖనిజ సంపద, భూములపై పూర్తి హక్కులు ఆదివాసీలకే చెందాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్నిపంటల గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలి. 1/70, ఫెసా, అటవీ హక్కుల చట్టం-2006లను పకడ్బందీగా అమలు చేయాలి. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. భూసంస్కరణలు అమలు చేసి, సీలింగ్ మిగులు భూములు, బంజరు భూములు, పోడు భూములను నిరుపే దలకు పంపిణీ చేయాలి..ఈ కౌన్సిల్ సమావేశాలకు ఎ ఐ కే ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ సనప పొమ్మయ్య అధ్యక్షత వహించగా, ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణోత్ ఊక్లా, రాష్ట్ర నాయకులు మట్టపల్లి అంజయ్య, ఇరుగు నాగయ్య, షేరు మధు, గుగులోత్ రామ చంద్రు, పరిగె మంగన్న, వంగూరి వెంకన్న, గౌని భాగ్యలక్ష్మి, కలహస్తి శివ, బుజ్జయ్య, నారాయణ, లింగయ్య, కృష్ణమూర్తి, ఉదారాలు తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారుల విప్లవాత్మక గేయాలు, ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పాత జ్ఞాపకాలు.. ఆత్మీయ కలయిక

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తల్లాడ, (సింగిడి): తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. సుమారు రెండు దశాబ్దాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులతో కలిసి పూర్వ విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా గడిపారు. విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలనుగుర్తుచేసుకుంటూ, అప్పటిఅనుభవాలను, ప్రస్తుతం తాము కొనసాగిస్తున్న జీవిత ప్రయాణాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ముందుకు సాగేందుకు మార్గనిర్దేశం చేసిన ఆనాటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాత స్నేహాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, నాటి మధుర జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసిందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆనాటి గురువులు కిషోర్ బాబు, వెంకటరమణ, నిర్మల జ్యోతి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



బల్మూర్,(సింగిడి): బల్మూర్ మండలంలో ఎన్ పి ఆర్ డి ఇండియా దివ్యాంగుల హక్కుల జాతీ య వేదిక గ్రామ కమిటీ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో అధ్యక్ష డిగా రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అన్వర్ ,ఉపాధ్యక్షుడిగా హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా సుకుమార్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మహిళా అధ్యక్షురాలిగా చిన్నమ్మ, గౌరవ అధ్యక్షుడిగా నిరంజన్‌గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు.

జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలకు సన్నాహాలు

స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు అధ్యాపకులు సమన్వయంతో ముందుకు రావాలి: డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్







సత్తుపల్లి, (సింగిడి):సత్తుపల్లి పట్టణం లోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలిపారు. 1976--2026 సంవత్సరాలను పురస్కరించుకుని నిర్వహించనున్న స్వర్ణోత్సవ కార్య క్రమాలను విజయవంతం చేసేందుకు పూర్వ విద్యా ర్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో ముం దుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సన్నాహక సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న నిర్వహించనున్న ముఖ్య సమావేశానికి 1976 నుంచి 2026 వరకు కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, అధ్యా పకులు, సిబ్బంది సకాలంలో హాజరై సమావేశా న్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కళాశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ స్వర్ణోత్సవాలను ఆత్మీయంగా, ఘనంగా నిర్వహించే దుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలోని జే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో చీకటి రామచంద్రరావు మనుమరాలి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

అదేవిధంగా సత్తుపల్లి పట్టణం కల్పతరువు రోడ్డుకు చెందిన, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ డ్రైవర్ వంగల ప్రకాష్ ఇటీవల అనారోగ్యానికి గురైన నేపథ్యంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాండవుల గుట్టకు పూర్వ వైభవం తీసుకురావాలి







అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



ములకలపల్లి, (సింగిడి):భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం నల్లముడి గ్రామంలోని పురా తన పాండవుల గుట్టను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ ఎమ్మెల్యే సోదరులు సత్యనారాయణ కర్మ ఆధ్వర్యంలో వచ్చిన ప్రత్యేక బృంద సభ్యులతో కలిసి పరిశీలించారు. పాండవుల గుట్ట ప్రాంతంలోని చారిత్రక ప్రదేశాలను బృందం పరిశీలించింది. ఈ ప్రాంతానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి పురాతన ఆలయా లు దేవాలయాలను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.పాండవుల గుట్టకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాన్ని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై కూడా పరిశీలన చేయనున్నట్లు తెలిపారు.పురాతన కట్టడాలు ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వ సహకారం తీసుకుని భవిష్యత్ తరాలకు ఈ చారిత్రక సంపదను అందించేలా కృషి చేస్తానని హామి ఇచ్చేరు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.

కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం, పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శ్రీకారం



కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ నగరపాలక సంస్థను తెలంగాణాలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నా మని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. శనివారం 3, 11, 29వ డివిజన్లలో పర్యటించిన మేయర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 11వ డివిజన్ కట్టరాంపూర్‌లో పట్టణాభివృద్ధి సంస్థ నిధులు రూ. 3 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి, స్థానిక పార్కులో వ్యాయామ పరికరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. 3వ డివిజన్ మాజీక్యే శ్వరీనగర్‌లో నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ. 24.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. 29వ డివిజన్ కిసాన్‌నగర్, మింగని వాడ ప్రాంతాల్లో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధులు రూ. 70 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. 28, 29వ డివిజన్ల పరిధిలో హనుమాన్ దేవాలయం సమీపంలో రూ. 56 లక్షలతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో రహదారులు, మురు గునీటి కాలువలు, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు ,అధికారుల సమన్వయంతో కరీంనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి రమణారెడ్డి, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఈహెచ్ఎస్ వరప్రదాయిని

అపోలో రీచ్, మెడికవర్, స్టార్ ఆసుపత్రుల సందర్శనలో సంతృప్తి వ్యక్తం చేసిన ఉద్యోగులు, వైద్య సేవలపై ఎంప్లాయీస్ జేఏసీ పరిశీలన
కరీంనగర్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి



కరీంనగర్, (సింగిడి): ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈహెచ్ఎస్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పలువురు ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో, చైర్మన్ మారం జగదీశ్వర్ పర్యవేక్షణలో నగరంలోని పలు ఆసుపత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల యాజమాన్యాలతో ఈహెచ్ఎస్ అమలు తీరు, ఉద్యోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స సమయంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. సన్‌రైజ్ ఆసుపత్రిలో నిర్వహించిన ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మారం జగదీశ్వర్ పాల్గొన్నారు. ఈహెచ్ఎస్ పరిధిలో ఆసుపత్రిని చేర్చే అంశంపైనా చర్చ జరగా, ఉద్యోగులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. అపోలో రీచ్, మెడికవర్, స్టార్ ఆసుపత్రులను సందర్శించిన జేఏసీ ప్రతినిధులు చికిత్స పొందుతున్న ఉద్యోగులు, రోగులతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసు కున్నారు. హృదయ సంబంధిత చికిత్సలు, మోకాలి మార్పిడి వంటి శస్త్రచికిత్సలకు మెరుగైన సేవలు అందు తున్నాయని వారు తెలిపారు. ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం అదనపు రుసుము వసూలు చేయకుండా వైద్యం అందిస్తున్నట్లు ఆసుపత్రుల యాజమాన్యాలు వెల్లడించాయి. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈహెచ్ఎస్ సేవల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపా రు. సమస్యలు ఉంటే నేరుగా జేఏసీ దృష్టికి తీసుకురా వాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మవద్దని సూచించా రు. ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు ఆసుపత్రుల యాజ మాన్యాలు, వైద్యులు, ఉద్యోగ సంఘాలు సమన్వయం తో పనిచేయాలని కోరారు. జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మాడిపెల్లి కాళీచ రణ్‌గౌడ్ మాట్లాడు తూ,వైద్యులు ప్రాణదాతలని, ఉద్యోగులు, వారి కుటుం బ సభ్యులకు మానవతా దృక్పథంతో సేవలందిస్తున్న వైద్యులు, ఆసుపత్రుల యాజమా న్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈహెచ్ఎస్ సేవలను మరింత మెరుగుపరి చేందుకు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో టీవీన్జీవో ల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, డీఎం హెచ్ఓ రాజ్‌గో పాల్‌రావు, ఈహెచ్ఎస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ రాజు, వివిధ ఆసుపత్రుల ప్రతినిధులు, వైద్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు 'ఏకం' వేదిక

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న మహిళలకు ప్రోత్సాహం అవసరం
మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, (సింగిడి): మహిళా పారిశ్రామికవేత్తలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో మహాత్మా జ్యోతిబా పూలే మైదానంలో 'ఏకం' సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉత్పత్తుల ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన, రిబ్బన్ కటింగ్ అనంతరం వివిధ స్టాళ్లను సందర్శించిన ఆయన మహిళా పారిశ్రామికవేత్తలు రూపొందించిన ఉత్పత్తులను పరిశీలించారు. చేతితో తయారు చేసిన కళాకృతులు, చీరలు, గాజులు, మెహందీ ఉత్పత్తులు, మహిళలు, గృహాలకు అవసరమైన వస్తువులు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. తయారీదారుల నుంచే నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం కల్పించడం ప్రదర్శన ప్రత్యేకతగా నిలిచింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వివిధ ఉత్పత్తులను అందుబాటులో ఉంచామని నిర్వాహకులు తెలిపారు. స్వయం ఉపాధితో ముందుకు సాగుతున్న మహిళలకు 'ఏకం' చక్కటి వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజలు ప్రదర్శనను సందర్శించి మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించాలని కోరారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనకు లభించే స్పందన ఆధారంగా భవిష్యత్తులో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ , స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే.. పిల్లల భవిష్యత్తు బంగారం

పోషకాహారం తోనే బలమైన తరం ఆరోగ్యవంతమైన పిల్లలే బలమైన భవిష్యత్తుకు పునాది
మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట, (సింగిడి): తల్లులు ఆరో గ్యంగా ఉంటేనే పిల్లల భవిష్యత్తు బంగారం అవుతుందని పోషకాహారంతోనే బలమైన తరం ఏర్పడుతుందని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. అంగన్వాడీ పోషణ మాసం సందర్భంగా జమ్మికుంట కె.వి.కె లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తల్లి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తుందని తల్లులు బాగుంటేనే పిల్లలు కూడా సమర్థవంతంగా బలంగా పెరుగుతారని దానితో వారి భవిష్యత్తు కూడా బాగుంటుందని తెలిపారు. రాబోయే తరానికి ఆరోగ్యవంతమైన పిల్లలను అందించాలని ప్రతి తల్లి పోషక విలువలతో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని పిల్లలకు కూడా పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. తల్లి పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి తల్లి నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు పోషకమైన ఆహారం పెట్టడం వల్ల ఆసుపత్రుల ఖర్చు తగ్గుతుందని ఆరోగ్యంగా ఉంటారని అందుకు నిదర్శనమే మనం కోవిడ్ సమయంలో తీసుకున్న పౌష్టిక ఆహారం తో ఆరోగ్యంగా జీవించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న ప్రతి టీచర్ ఆయాలు మొహమాట పడకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదా మీ స్థానిక కౌన్సిలర్ దృష్టికి సమస్యలను తీసుకువచ్చిన వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ ఎంపీడీవో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వ్యాసరచనలో
అల్ఫోర్స్ విద్యార్థినికి ద్వితీయ బహుమతి

భౌతికశాస్త్రంపై వ్యాసరచనలో ప్రతిభ
ఆండ్రియ మదన్ జోస్‌కు భనందనలు



కరీంనగర్, (సింగిడి): ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి భౌతికశాస్త్ర వ్యాసరచన పోటీలో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఆండ్రియ మదన్ జోస్ ద్వితీయ బహుమతి సాధించింది. విద్యార్థుల విభాగంలో జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించడం అభినందనీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. పాఠశాలలో నిర్వహించిన అభినం దన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భౌతి కశాస్త్రంపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వా రా విద్యార్థులు వివిధ స్థాయిల్లో నిర్వహించే ప్రదర్శనలు, పోటీ పరీక్షలకు సమర్థంగా సన్నద్ధం కావచ్చని తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు అల్ఫోర్స్ విద్యాసం స్థలు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తు న్నాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో అక్టోబర్ 2 నుంచి 6వ తేదీ వరకు జరుగుతున్న ఐఏపీటీ జాతీయ మహాసభల్లో విజేతకు నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. అనంతరం డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థినిని పుష్పగుచ్ఛంతో అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఉమంగ్'
నూతన విద్యార్థినుల స్వాగత వేడుకలు

విద్యతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి.
కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. అఫ్సరి ఉస్మానీ



కరీంనగర్,(సింగిడి): ప్రభు త్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్‌లో వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో నూతన విద్యార్థినులను ఆహ్వానిస్తూ 'ఉమంగ్' పేరుతో నూతన విద్యార్థినుల స్వాగత వేడుకలను ఉత్సా హంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. అఫ్సరి ఉస్మానీ హాజరై విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో లభించే విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి దాస్యం సేనాధిపతి, గౌరవ అతిథి డా. గుండా శంకర్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల నియంత్రణాధికారి డా. జి. శ్రీనివాస్, అంతర్గత నాణ్యతా హామీ విభాగం సమన్వయకర్త డా. ఎం. కల్పన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. వాణిజ్యశాఖ ఇన్‌చార్జి డా. బి. రజని దేవి మాట్లాడుతూ, విద్యతో పాటు సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేడుకలతో నూతన, సీనియర్ విద్యార్థినుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడింది. కార్యక్రమంలో వాణిజ్యశాఖ అధ్యాపకులు జె. స్వప్న, ఎస్. సుధామ, ఆర్. సతీష్, కె. అనూష, ఎం. సృజన, సి. హెచ్. రమ్య, టి. కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



జమ్మికుంట, (సింగిడి):: జమ్మి కుంట మండలం వావిలాల గ్రామానికి నివాసి అయిన ఊర సంపత్ రావు కు చెందిన సుమారు రూ. 70 వేల రూపాయల విలువచేసే ఎద్దు శుక్రవారం సాయంత్రం పాపక్కపల్లి గ్రామ శివారు లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లే గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్నా యని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సరైన రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకరంగా ఉన్న వైర్లు, పరికరాలను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరు తున్నారు. విద్యుత్ ఘాతంతో ఎద్దును కోల్పో యిన రైతు సంపత్ రావు కు విద్యుత్ శాఖ తరపున తగు నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో పశువులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

నోటీసులు అందిన ఓటర్లు ఆధారాలు సమర్పించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి, ఈఆర్ఓ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్,(సింగిడి): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రి యలో భాగంగా నోటీసులు అందిన ఓటర్లు సంబంధిత ఆధార పత్రాలు సమర్పించి విచారణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఈఆర్ఓ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. ఎస్ఐఆ ర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరిం చాలని కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, మండల రెవెన్యూ అధికారులతో నిర్వ హించిన సమావేశంలో నోటీసులపై విచారణ, ఆన్‌లైన్ నమోదు, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితా అనంతరం నోటీసులు అందిన వారు ఇంటింటికీ వచ్చే బూత్ స్థాయి అధికారులకు అందుబాటులో ఉండి, సరైన ఆధార పత్రాలు సమర్పించి విచారణ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఆధారాలు సమర్పించని పక్షంలో నిబంధనల ప్రకారం ఓటు తొలగించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, కుల ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్‌బుక్ తదితర 12 రకాల పత్రాలను సమర్పించి సహకరించాలని సూచించారు. ముసా యిదా జాబితాలో పేరు లేని వారు ఆధార పత్రాలతో ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించేందుకు చర్యలు తీసుకో వాలని సూచించారు. మరణించిన ఓటర్లకు బూత్ స్థాయి అధికారుల ద్వారా వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేసి, నిబంధనల ప్రకారం వారి పేర్లను తొలగిస్తామని తెలిపారు. నోటీసులు అందిన సుమారు 20 వేల మంది ఓటర్ల విచారణను వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకు ంటామని చెప్పారు. సమావేశంలో రాజ కీయ పార్టీల ప్రతినిధులు మహమ్మద్ సిరాజ్ ఉస్సేన్, నాంపల్లి శ్రీనివాస్, సత్తినేని శ్రీనివాస్, సిరిసిల్ల అంజయ్య, మాజిద్ ఉస్సేన్, మండల రెవెన్యూ అధికారులు నర్సింగ రావు, రాజేష్, రాజ్యలక్ష్మి, అధికారులు సంపత్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

సంపత్‌కుమార్‌కు 'ప్రాణదాత' పురస్కారం

25 సార్లు రక్తదానం. విద్యార్థుల్లో రక్తదానంపై అవగాహనకు కృషి



కరీంనగర్, (సింగిడి): జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి, విద్యా సమన్వయకర్త బండి సంపత్‌కుమార్‌కు 'ఆసరా ప్రాణదాత 2026' పురస్కారం లభించింది. ఆపద సమయంలో 25 సార్లు రక్తదానం చేయడంతో పాటు, కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో విద్యార్థులను ప్రోత్సహించినందుకు కరీంనగర్‌కు చెందిన ఆసరా ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్, పరిపాలనాధికారి బి. శ్రావణ్‌కుమార్, వాణిజ్య విభాగాధిపతి, జాతీయ సేవా పథకం అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపీకృష్ణతో పాటు అధ్యా పకులు సంపత్‌కుమార్‌ను అభినందించారు.

విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాలి





చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష సాధన పై దృష్టి సారించాలి
ఒకేషనల్ కళాశాల ఫ్రెషర్స్ డే లో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

జమ్మికుంట, (సింగిడి): విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువు కుంటే ఉజ్వల భవిష్యత్తును నిర్మించు కోవచ్చని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. జమ్మికుంట వోకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన హాజరై నూతన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వోకేషనల్ కళాశాల విద్యార్థులతో కళకళలాడుతూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. కళాశాలను అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థి జీవితం భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ఇంటర్, డిగ్రీ వంటి విద్యా దశలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్ర మాల్లోనూ చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కోరారు. యువత చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని ఆయన సూచించారు. ముఖ్యంగా గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత ఆకర్షితులు కావద్దని, అనవసర విషయాలపై దృష్టి పెట్టకుండా విద్య, ఉద్యోగం, భవిష్యత్తు లక్ష్యాలపై ఏకాగ్రత చూపాలని అన్నారు. విద్యార్థి దశలో సమయం ఎంతో విలువైనదని, ఈ దశలో వేసే ప్రతి అడుగు భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులుగా ఉన్నవారు భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించి, కుటుంబ బాధ్యతలు చేపట్టి సమాజంలో మంచి పేరు సంపాదించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందుకోసం ఇప్పటి నుంచే కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వోకేషనల్ కళాశాలలో సుమారు 400 మంది విద్యార్థులను సమీకరించి విద్యాసంస్థను ముందుకు తీసుకెళ్తున్న యాజమాన్యం కృషి అభినందనీయ మన్నారు. విద్యార్థులు కూడా జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన విద్యార్థులం దరికీ స్వాగతం పలుకుతూ, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తనను ఆహ్వానించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుమార్, వోకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర

ఉపాధ్యక్షులు గా..
బొడ్డుపల్లి సంపత్



జమ్మికుంట,(సింగిడి): తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియ న్ రాష్ట్ర సమావేశం శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా జరుగగా . ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. కరీం నగర్ జిల్లా జమ్మికుంట పట్టణా నికి చెందిన బొడ్డుపల్లి సంపత్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన సంపత్ ని అభినందించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడు తూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని ఆరోగ్య మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

సొంత ఖర్చుతో బోర్ చుట్టూ ప్లాట్ ఫారం నిర్మాణం

మహిళల నీటి కష్టాలకు కౌన్సిలర్ ఫిరోజ్ చొరవతో పరిష్కారం



జమ్మికుంట, (సింగిడి): పట్టణంలోని 7 వ వార్డు దుర్గ కాలనీ లో బోర్ వద్ద కొంతకాలంగా నీరు నిలిచి బురదమయం గా మారడంతో నీళ్ల పట్టుకునేందుకు మహి ళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ సమస్యను గుర్తించిన వార్డు కౌన్సిల ర్ ఫిరోజ్ తన సొంత ఖర్చుతో బోర్ చుట్టూ ప్లాట్‌ఫారం నిర్మించారు. ప్లాట్‌ఫారం నిర్మాణం పూర్తవడం తో బోర్ పరిసరాలు మెరుగుపడి, మహిళలు సులభంగా నీళ్ల పట్టుకునే అవకా శం కలిగింది. సమస్యను గుర్తించి వెంటనే స్పందించి సొంత ఖర్చుతో పనులు చేపట్టిన కౌన్సిలర్ ఫిరోజ్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.

వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ఫిరోజ్

తనపై నమ్మకంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధమ కర్తవ్యమ ని కౌన్సిలర్ ఫెరోజ్ తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా వార్డు లో సమస్య ఉన్న ఆ సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని నాపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటానని ఫిరోజ్ తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన

మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి



జగిత్యాల ప్రతినిధి,(సింగిడి): జగిత్యాల పట్ట ణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను ఆది వారం మాజీ మున్సిపల్ చైర్‌ప ర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరామర్శించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. రవీంద్రనాథ్ ఠాగూర్ నగర్‌కు చెందిన కొలగాని రాజు, కృష్ణ నగర్‌కు చెందిన తాటికొండ కిరణ్ కుమార్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను జ్యోతి లక్ష్మణ్ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి వెంట కో ఆప్షన్ వీరబత్తిని పద్మజ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, షేర్ మోహన్, మరియు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



జగిత్యాల ప్రతినిధి,(సింగిడి): జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొ ఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు (2026) అందుకున్న ఆర్యవైశ్య ఉపాధ్యాయులను ధర్మపురి ఆవోపా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరగాయల చంద్రశేఖర్, గంప విద్యాదేవి, దొంతుల శ్రీధర్, నాగమల్ల శ్రీత, మరియు ధర్మపురి ఆవోపా ప్రతినిధులు జక్కు రవీందర్, శ్రీరంగ శ్రీనివాస్, జొన్నల వీరేశం, అక్కనపెల్లి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆవోపా ప్రతినిధులు పెద్ది ఆనందం, రాజేశుని ఈశ్వరయ్య, పాత శ్రీనివాస్, ఎలాగందుల సుధాకర్, నూనె కుమార్, రాజేశుని జీవన్, దొంతుల నాగభూషణం భాశెట్టి హనూజ్, భాశెట్టి హరీష్, రాజేశుని శ్రవణ్ కుమార్, వుటూరి మహేష్ మరియు దొంతుల వనజ గారలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఆవోపా లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేసి, వారి సేవలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆవోపా కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా చుంచు వీరేశం



జమ్మికుంట, (సింగిడి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లంద కుంట, వీణవంక, మొగుళ్లపల్లి మండల కేంద్రాలకు చెందిన గ్రామ సిటీ కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కట్టంగూరి రామ్ స్వరన్ రెడ్డి, అధ్యక్షులుగా చుంచు వీరేశం, కార్యదర్శిగా దూలం అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా కట్కూరి సునీల్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఓజ్జా శ్రీనివాస్, కోశాధికారిగా గొర్రె మహేందర్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఓద్ది రవీందర్, కలాల దామోదర్ రెడ్డి, వన్నె కుమార్, దూలం రాము ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చుంచు వీరేశం, కార్యదర్శి దూలం అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘ సభ్యులంతా ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఆపరేటర్ల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని వారు తెలిపారు.

ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు

ప్రత్యేక చట్టం తేవాలి

అన్ని వర్గాల పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమన్యాయం కల్పించాలి..
ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



కరీంనగర్, (సింగిడి): కుల, మత ప్రాతిపదికన అమలవుతున్న ప్రస్తుత రిజర్వేషన్ల స్థానంలో అన్ని సామాజిక వర్గాల్లోని పేదలకు ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన కోసం కొనసాగుతున్న ఉద్యమానికి ఓసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఆదివారం కరీంనగర్‌లో రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకుల సన్నాహక సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ నెల 2న ఢిల్లీలోని రాజ్‌ఘాట్ నుంచి సామాజిక ఉద్యమకా రుడు ప్రవీణ్ ఆరోరా ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల దేశవ్యాప్త బస్సు యాత్రలో తెలుగు రాష్ట్రాల ఓసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని సామాజిక వర్గాల్లోని పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో సమన్యాయం కల్పించడమే ఓసీ జేఏసీ లక్ష్యమని రామారావు పేర్కొన్నారు. తమ సంస్థ ఏ సామాజిక వర్గానికి, మతానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ప్రస్తుత అమలవుతున్న రిజర్వేషన్ల విధానంలో రిజర్వేషన్ల ప్రయోజనాలు ఇప్పటికే పొందిన కుటుంబాలకే అవి పునరావృతమవుతున్నాయని, అర్హులైన ఇతర పేదలకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్లను మరిన్ని వర్గాలకు విస్తరించాలనే డిమాండ్ల కారణంగా 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. దీనివల్ల ప్రతిభావంతులకు అవకాశాలు తగ్గే అవకాశం ఉందని, యువతలో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల పేదలకు సమాన అవకాశాలు కల్పించేలా ఆర్థికస్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని రూపొందించాలని ఆయన కోరారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టబద్ధ కమిషన్‌ను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. అవసరమైతే రాజ్యాంగ సవరణపై పార్లమెంట్‌లో చర్చించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కరివేద నర్సింహారెడ్డి, కొత్తకొండ రవీందర్‌రావు, అండెం రమణారెడ్డి, జిల్లా అంజయ్య, వెన్నమనేని విక్రమసింహారావు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంక్షేమం, పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గుగులోతు తిరుపతి నాయక్ బాధ్యతలు స్వీకరణ

కరీంనగర్, (సింగిడి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధిగా నియమితులైన ఉమ్మడి కరీంన గర్ జిల్లాకు చెందిన గుగులోతు తిరుపతి నాయక్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించి, ప్రోత్సహించిన కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు సూచ నల మేరకు తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా తండాలు, గూడేలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తిరుపతి నాయక్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానన్నారు. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కష్టపడి పనిచేస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

ఉత్సాహంగా కరీంనగర్ రెడ్‌క్రాస్ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, (సింగిడి): జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలు ఆదివారం ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల్లో కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ పోలింగ్ కేంద్రానికి హాజరై తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించే నూతన పాలకవర్గం ఎంపిక కోసం జరిగిన ఈ ఎన్నికలపై సభ్యుల్లో ఆసక్తి నెలకొంది. జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, రెడ్‌క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు.

అంతర్జాతీయ విద్యా సదస్సుకు యాదగిరి శేఖర్‌రావుకు ఆహ్వానం

తెలంగాణ ప్రైవేట్ విద్యారంగానికి దక్కిన అరుదైన గౌరవం



కరీంనగర్, (సింగిడి): తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, వ్యవస్థాపక సభ్యుడు, ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్‌లోని వాల్మీకి, నందిని పాఠశాలల చైర్మన్ యాదగిరి శేఖర్‌రావుకు అంతర్జాతీయ విద్యా సదస్సులో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానం లభించింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో అక్టోబర్ 8 నుంచి 10 వరకు నిర్వహించనున్న విద్యా నాయకత్వ అంతర్జాతీయ సదస్సు 2026కు నిర్వాహకులు ఆయనను ఆహ్వానించారు. ప్రపంచ విద్యారంగంలో వస్తున్న మార్పులు, కృత్రిమ మేధస్సు ప్రభావం, భవిష్యత్ విద్యా విధానాలపై సదస్సులో చర్చించనున్నారు. మీ పిల్లవాడు ప్రశ్నించగలడా? కృత్రిమ మేధస్సు యుగానికి అనుగు ణంగా పాఠశాలల పునర్నిర్మాణం అనే అంశంపై ప్రధానంగా చర్చలు జరగను న్నాయి. కృత్రిమ మేధస్సు ఆధారిత బోధ నా విధానాలు, తరగతి గది బోధనలో నూతన పద్ధతులు, విద్యా నాయకత్వం తదితర అంశాలపై శిక్షణ, చర్చలు నిర్వహిం చనున్నారు. తెలంగాణ నుంచి విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న యాదగిరి శేఖర్‌రావుకు ఈ ఆహ్వానం లభించడం రాష్ట్ర ప్రైవేట్ విద్యారంగానికి గర్వకారణ మని పలువురు విద్యావేత్తలు, పాఠశాలల యాజమాన్యాలు పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ విద్యారంగ అనుభవాలు, ఉత్తమ విధానాలను పరిచయం చేసే అవకాశం లభించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ఎంఏ నాయకులు, విద్యావేత్తలు యాదగిరి శేఖర్‌రావుకు అభినందనలు తెలియజేశారు.

వన్, టూ డిపోల గౌరవ అధ్యక్షులుగా అంజన్ కుమార్, చక్రధర్‌రావు

కార్మిక సంఘాల నాయకుల ఏకగ్రీవ నిర్ణయం



కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ వన్ డిపో గౌరవ అధ్యక్షులుగా వైద్యుల అంజన్ కుమార్, టూ డిపో గౌరవ అధ్యక్షులుగా రాచకొండ చక్రధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలైన ఐఎన్‌టీయూసీ, ఎస్‌డబ్ల్యూయూ, టీడబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్, చక్రధర్ రావు మాట్లాడుతూ, అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ సంఘాల అభ్యర్థులను గెలిపించాలని కార్మికులను కోరారు. కార్మి కుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టి.ఆర్. రెడ్డి, రాజుతో పాటు ఆయా కార్మిక సంఘాల నాయకులు, వన్, టూ డిపోల ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మల్యాల, (సింగిడి): మల్యాల మండల కేంద్రానికి చెందిన ముకుందు లక్ష్మి, జవ్వాజి లచ్చిరెడ్డి, గత రెండు రోజుల క్రితం అనారోగ్యాల వల్ల మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, దొంతర వేణి శేఖర్, గడ్డం రాజేశం, పోతరాజు శ్రీనివాస్, పోచంపల్లి రాజమల్లు, సంఘ సత్తన్న, మును గూరి రంజిత్ , కట్కూరి అరుణ్, పూడూరి చందు, మేక రూపేష్ తదితరులు ఉన్నారు.

ప్రజాసేవకు రత్నాకర్‌రావు నిలువెత్తు నిదర్శనం



మల్లాపూర్, (సింగిడి): మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు జయం తి వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనం గా నిర్వహించారు. జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి మాట్లా డుతూ, రత్నాకర్ రావు గ్రామ సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి గా ఎదిగిన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన క్రమశిక్షణ, ప్రజా సేవా స్ఫూర్తి, కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతను నేటి కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తే పదవులే వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుండ్రా శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, సిరిపురం రవీందర్, కిరణ్, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బెజ్జంకి మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక



బెజ్జంకి, (సింగిడి): మండల వార్డు సభ్యుల ఫోరం అత్యవసర సమావేశం ఈరోజు గీతా స్కూల్ లో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో భాగంగా మండల స్థాయి నూతన కమిటీని ఎన్ను కోవడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులు పెద్ద ఎత్తున హాజరై,ఐక్యంగా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో భాగంగా బెజ్జంకి మండల వార్డు సభ్యుల ఫోరం అధికార ప్రతినిధి లింగాల అర్జున్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధికార ప్రతినిధి మాట్లాడుతూ. మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యుల సమస్యలను, గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని,ఫోరం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. సమావేశానికి హాజరైన వార్డు సభ్యులందరికీ, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలకు రత్నాకర్‌రావు రాజకీయ జీవితం ఆదర్శం



మల్లాపూర్, (సింగిడి): మల్లాపూర్ మండలంలోని కొత్త దాం రాజ్‌పల్లిలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి వేడుకలను గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వ హించారు. గ్రామ సర్పంచ్ ఎగ్గరపు లిం బాద్రి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో రత్నాకర్‌రావు చిత్రప టానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నర్సరెడ్డి, మామిడి రాజశేఖర్, సురకంటి సంతోష్, గజ్జి గంగారెడ్డి, నిగ రవి, మెండు గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం నూతనకమిటీ ఎన్నిక రద్దు

రాజకీయ పార్టీల జోక్యం సంఘం నిబంధనలకు విరుద్ధం:జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్

కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ నగరపాలక సంస్థ రెండో డివిజన్ తీగలగుట్ట పల్లిలో ఇటీవల జరిగిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నికను రద్దు చేసినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ తెలిపారు. నూతన కమిటీని ఒక రాజకీయ పార్టీ ప్యానెల్‌గా పేర్కొంటూ స్థానిక రాజకీ య నాయకులను కలిసి సన్మానాలు పొందినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడంపై జిల్లా, రాష్ట్ర కమిటీలు విచారణ చేపట్టాయని ఆయన తెలిపారు. కుల సంఘం ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రమేయం ఉండటం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎలాంటి రాజకీయ ప్యానెళ్లు లేనప్పటికీ, ఒక ప్యానెల్‌పై మరో ప్యానెల్ విజయం సాధించిందంటూ ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. విచారణలో భాగంగా నూతన కమిటీ నుంచి వివరణ కోరినా సకాలంలో స్పందించకపోవడంతోపాటు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. సంఘం ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినం దుకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఎన్నికైన నూతన కమిటీని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని క్యాదాసి ప్రభాకర్ వెల్లడించారు.

గిరిజన సర్పంచుల ఫోరం జిల్లా కార్యవర్గం ఎన్నిక



జగిత్యాల ప్రతినిది (సింగిడి): జగిత్యాల జిల్లా గిరిజన సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫోరం జిల్లా అధ్యక్షుడిగా గుగులావత్ రాజేందర్ ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ వినోద్ నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్య తిరుపతి నాయక్, ప్రధాన కార్యదర్శులుగా భానోత్ రమేష్ నాయక్, పరచ శంకర్ ఎంపికయ్యారు. కార్యదర్శులుగా మాలోత్ తిరుపతి, బోడ సాగర్, కోశాధికారిగా రామ్ చందర్, సుధాకర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యవర్గ సభ్యులుగా గణేష్ నాయక్, అపోవత్ రాజు, సురేందర్ నాయక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన సర్పంచుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారం, సర్పంచుల హక్కులు మరియు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఆదివాసీల హక్కుల సాధన కోసం పోరాడుతాం

భూమి, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం అండగా ఉంటాం..
ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజిరెడ్డి



కరీంనగర్, (సింగిడి): ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజిరెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఆదివాసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలకు భూమి హక్కులతోపాటు విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పోడు భూముల రక్షణకు ఆదివాసీల తరపున పోరాడుతామని తెలిపారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. హక్కుల సాధన కోసం ఆదివాసీ సంఘాలు సమష్టిగా పనిచేయాలని, వారి సమస్యలపై న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని జోజిరెడ్డి స్పష్టం చేశారు. ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ రికవరీ

పోలీసుల కృషితో మంచిర్యాల నుంచి స్వాధీనం



కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన వివో మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ (కేంద్ర పరికర గుర్తింపు నమోదు) పోర్టల్ ద్వారా పోలీసులు గుర్తించి రికవరీ చేశారు. కిసాన్‌నగర్‌కు చెందిన సిరిసిల్ల సాయి గణేష్ మొబైల్ ఫోన్ పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించిన పోలీసులు మంచిర్యాల నుంచి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్‌రెడ్డి సమక్షంలో మొబైల్ ఫోన్‌ను దాని యజమాని సాయి గణేష్‌కు అప్పగించారు. మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ ద్వారా గుర్తించి రికవరీ చేయడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్‌రెడ్డి అభినందించారు.

మృతుడి కుటుంబానికి

రూ.10 వేల ఆర్థిక సహాయం

మానవత్వం చాటుకున్న పీఎంకే ఫౌండేషన్



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేణ శ్యామ్ ఇటీవల జమ్మి కుంటలోని ఎఫ్‌సీఐ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ శ్యామ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఫౌండేషన్ నిర్వాహకులు కోరపల్లిలోని మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్యామ్ కుటుంబానికి భవిష్యత్తు లోనూ అండగా ఉంటామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట లెదర్ పార్క్‌కు

మళ్లీ జీవం పోయాలి!

24 ఏళ్లుగా మూత..
500 కుటుంబాల ఉపాధికి గండి
పునరుద్ధరణ కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం



జమ్మికుంట, (సింగిడి): 24 ఏళ్లుగా మూతపడి ఉన్న జమ్మికుంట లెదర్ పార్క్ ను వెంటనే పునరుద్ధరించి సుమారు 500 చర్మకార కుటుంబాలకు ఉపాధి కల్పించాలని తెలంగాణ లెదర్ పార్క్ చర్మ కారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ-జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ కు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన కోసం చేపడుతున్న పోరాటంలో భాగస్వా ములం అవుతామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతె స్వామి తెలిపారు. అక్టోబర్ 9 న జమ్మికుంట స్వాతి గార్డెన్ లో జరిగే 'ఎవరి కులం వారికి అంత వాటా' సభను విజయవంతం చేయా లని శ్రీకాంత్ మహారాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.



Kruthi Shetty

శారీరకంగా సంతృప్తినిచ్చే బంధాలను ఏర్పరుచుకుంటున్నారు.

కిరణ్ రావు సంచలన వ్యాఖ్యలు



బాలీవుడ్ ప్రముఖ నిర్మాత, దర్శకురాలు, ఆమిర్ ఖాన్ మాజీ భార్య కిరణ్ రావు నేటి తరం యువత రిలేషన్‌షిప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. నేటి యువత ఆలోచనా విధానం, బంధాల పట్ల వారిస్తున్న అభిప్రాయాలపై ఆమె ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. తన కాలంతో పోలిస్తే ఇప్పటి జనరేషన్‌లో చాలా మార్పు వచ్చిందని కిరణ్ రావు చెప్పారు. నేటి యువతలో ఒక రకమైన స్పేచ్ఛ, ఎలాంటి సంకోచం లేని భావన స్పష్టంగా కనిపిస్తోందని ఆమె తెలిపారు. కాలం మారింది, దానికి తగ్గట్టుగానే మనుషులు తమ భావాలను వ్యక్తపరిచే పద్ధతులు కూడా పూర్తిగా మారిపోయాయని ఆమె పేర్కొన్నారు. ఒకరిపై ఒకరు ఇష్టం పెంచుకున్న ఇద్దరు యువతీయు వకులు, ఎలాంటి బంధనాలు లేదా కట్టుబాట్లు లేనప్పుడు వారి ప్రయాణం ఎలా ఉంటుంది? వారు తీసుకునే నిర్ణయాల వల్ల ఎలాంటి ఊహించని పరిణామాలు ఎదురవు తాయి? అనే విషయాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. తాను యువతిగా ఉన్న రోజుల్లో ఒక వ్యక్తితో కేవలం ఒకే రకమైన కట్టుబాట్లతో కూడిన సంబంధం మాత్రమే ఉండాలనే నిబంధన ఉండేదని గుర్తుచేసుకున్నారు. అది శారీరక సంబంధం కావచ్చు, లేదా పెద్దలు కుదిర్చిన పెళ్లి తర్వాత ఏర్పడే బంధం కావచ్చు అని వివరించారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిం దని కిరణ్ రావు స్పష్టం చేశారు. పెళ్లి అనే బంధంతో సంబంధం లేకుండానే చాలామంది గాఢమైన, భావోద్వేగ రంగా సంతృప్తినిచ్చే రిలేషన్స్‌లో ఉంటున్నారని చెప్పారు.

'మహిళ శరీరం కంటెంట్ కాదు'..

జాన్వీ కపూర్ మార్ఫింగ్ వీడియోపై ఖుష్బూ ఫైర్

జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన 'దేవర' చిత్రంలోని 'చుట్టమల్లే' పాటను కొందరు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం దీనిపై నెట్టింట పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఈ మార్ఫింగ్ వీడియో పై మెగాస్టార్ చిరంజీవి, ఆ సినిమా హీరో జూనియర్ ఎన్టీఆర్ స్పందించి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వీడియోలతో మహిళల గౌరవాన్ని అగౌరవపర్చడం సరికాదని మండిపడ్డారు. తాజాగా ఈ వీడియో పై సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో స్పందించారు. సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఖండించారు.

"ఏఐ (ూ×) ద్వారా చేస్తున్న ఈ పనులు ఎంతమాత్రం కరెక్ట్ కాదు. అది వినోదం అసలే కాదు. దీనిని మామూలు విషయంలాగా కూడా భావించలేం. ఇది నైతిక విలువలు లేని సిగ్గుచేటు చర్య. ఒక మహిళ గౌరవాన్ని కించపర్చడమే. ఒక మహిళ శరీరం కంటెంట్ కాదు" అంటూ ఖుష్బూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ రోజు ఇది జాన్వీకి జరిగింది. రేపు మరొకరికి జరగొచ్చని.. మహిళా సమాజం అంతా ఒకటై "ఇక చాలు (జుచీూఖ+ఎ)" అని గొంతు విప్పాలని పిలుపునిచ్చారు. ఈ సాంకేతికతను ఆయుధంగా మార్చుకుని నకిలీ వీడియోలను సృష్టిస్తున్న వారిపై, వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రోత్సహిస్తున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



"ఎంచుకునే పాత్రలతోనే ఎప్పటికీ గుర్తుండిపోవాలని, అలాగే ఏదైనా మంచి పనిచేసేలా ఇతరులకు స్ఫూర్తినివ్వాలని నేను కోరుకుంటున్నా" అని అంటున్నారు అందాల తార కృతి శెట్టి. జయాపజయాలతో సంబంధం లేకుండా ఎదురైన అవకాశంతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్న ఈమె.. ఈ ఏడాది ప్రారంభంలోనే 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' లాంటి చిత్రాలతో తెరపై మెరిశారు. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కృతి మాట్లాడుతూ.. "నా వృత్తిని నేను ఎంతగానో ప్రేమిస్తున్నా. అందుకే మరింత బలమైన నటిగా ఎదగడానికి చేయగలిగినదంతా చేయాలనుకుంటున్నా. నేను నటించే సినిమాలతో ప్రేక్షకుల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకురావడమే నా లక్ష్యం. భావోద్వేగభరితమైన పాత్రలు పోషించడంలో నాకు మంచి పట్టు ఉంది. కానీ నా కలల పాత్ర మాత్రం పూర్తిగా భిన్నమైంది. ఒక యువరాణి లేదా యోధురాలిగా నటించాలనేది నా కోరిక. దీని కోసం ముందే ఓ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నా. ఆ పాత్రతో ఎవరైనా నా ఇంటి తలుపు తట్టి పిలుస్తారేమో అని ఎదురుచూస్తున్నా. ఒక వేళ అలాంటి అవకాశం వస్తే.. రెండు వారాల్లోనే షూటింగ్‌లో కూడా పాల్గొంటా"అని చెప్పారు

అయితే వెంటనే ఒప్పేసుకుంటా!

సెన్సార్ పూర్తి చేసుకున్న

'కామ్రేడ్ కల్యాణ్'..

తుపాకీ కాల్పులు లేవు కేవలం నవ్వుల సందడే అంటూ శ్రీవిష్ణు పోస్ట్



టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద కొన్నిసార్లు అదృష్టం = కలిసి రావడం లేదు. అయినప్పటికీ ఏమాత్రం నిరాశ చెందకుండా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ, ముఖ్యంగా కామెడీ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరిస్తూ ఫుల్ జోరుమీదున్నారు. ఇప్పుడు అదే జోరుతో శ్రీవిష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. జానకీరామ్ మారెళ్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే రాధిక శరత్ కుమార్, సైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే కీలక పాత్రలలో కనిపించబోతున్నారు.

స్కంద వాహన మోషన్ పిక్చర్స్, కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాను అక్టోబర్ 9న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో తాజాగా, ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్నట్లు హీరో శ్రీవిష్ణు అభిమానులతో పంచుకున్నారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి 'ఖ/ూ' సర్టిఫికెట్ లభించినట్లు తెలిపారు. అంతేకాకుండా, సినిమాలో ఎలాంటి తుపాకుల కాల్పులు ఉండవని, కేవలం నవ్వుల సందడి మాత్రమే ఉంటుందని ఆయన ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ జత చేశారు. వైవిధ్యమైన కామెడీతో రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

Singeetam Srinivasa Rao



Comrade Kalyan (2026)

సింగీతం పద్మభూషణ్‌కు అర్హుడు.. నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్

దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతి (95) సినీ పరిశ్రమకు తీరని లోటని నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "సింగీతం తీసిన ప్రతి సినిమా ప్రయోగాత్మకమే. చివరి శ్వాస వరకు డైరెక్ట్ చేస్తూనే ఉండాలనుకున్నారు. చివరగా 'సింగ్ గీతం' తెరకెక్కించారు. ఆయన పద్మభూషణ్‌కు అర్హుడు. పద్మ అవార్డులకు దరఖాస్తు చేయాలని ఎన్నోసార్లు ఆయన్ని కోరాం. ప్రయోగాత్మక చిత్రాలు తీసిన సింగీతం వంటి దర్శకుడికి సముచిత గౌరవమివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. సింగీతం పేరును పద్మ అవార్డులకు సిఫార్సు చేయాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరుతున్నా" అని కాట్రగడ్డ ప్రసాద్ అన్నారు

Cinma Singidi

సోమవారం
5-10-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737